వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 20, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





## మాజీ కౌన్సిలర్ భర్తను హతమార్చిన గుర్తు తెలియని దుండగులు..


భూపాలపల్లి క్రైమ్, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. భూపాలపల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త నాగవెల్లి రాజా లింగమూర్తిని బుధవారం రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆయన గతంలో నాకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

2లో..

# బడులకు నై ఎన్నికల ప్రచారానికి సై



- బడులకు డుమ్మా కొట్టి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయులు
- పగలంతా ప్రచారం రాత్రంతా పార్టీలు
- ప్రారంభమైన సీబీఎస్ఈ పరీక్షలు
- ముంచుకొస్తున్న స్టేట్ సిలబస్ పరీక్షలు
- పరీక్షల వేళ ఎన్నికలా ? అని విద్యార్థులు తల్లిధండ్రుల టెన్షన్
- పట్టించుకోని ప్రభుత్వం.. విద్యాశాఖ అధికారులు..



వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త: ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పరీక్షల సీజన్ మొదలైంది... ఈనెల 16 నుండి సీ బి ఎస్ ఈ పదవ తరగతి పరీక్షలు మొదలయ్యాయి.. స్టేట్ సిలబస్ పరీక్షలు కూడా మార్చి 21 నుండి మొదలు కాబోతున్నాయి.. ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని వేలమంది విద్యార్థులు పరీక్షల కోసం సిద్ధమవుతున్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలే దిక్కు సాయంత్రం ట్యూషన్లకు వెళ్లే స్థోమత కూడా వీరికి లేదు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను ప్రభుత్వ ఉపాధ్యాయులే పరీక్షలకు సిద్ధం చేయాలి.. పరీక్షల వేళ సీరియస్ గా పాఠాలు బోధించవలసిన కొంతమంది ప్రభుత్వ బడుల టీచర్లు ఇప్పుడు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం మూడు సంవత్సరాల పాటు హైస్కూల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులే ఎన్నికల్లో పాల్గొంటున్నారు.. వీరందరూ ప్రస్తుతం ఎనిమిది, తొమ్మిది, పదో తరగతులకు విద్యాబోధన చేసేవారే..

2 లో..

## మొక్కజొన్న కుంభకోణంపై కలెక్టర్ దృష్టిసారించాలి..

- ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి.
- అన్నదాలకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపు...
- మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయి పరిశీలించిన ఎ ఎన్ ఎస్ కార్యవర్గం..
- ఆర్గనైజర్ల వందల కోట్ల అక్రమాల పైన విచారణ చేపట్టాలని డిమాండ్..



ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త : అన్నదాతలకు అండగా నిలవడం సమాజ సామాజిక బాధ్యత అని మాజీ సర్పంచి కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన వాజేడు మండలం లోని ఆరుగుంట పల్లి, వెంకటాపురం మండలం లోని రాచపల్లి, మొట్లగూడెం గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు.ఆరుగుంటపల్లి రైతులు గత సంవత్సరం నుండి సింజెంట మొక్కజొన్న సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు అని అన్నారు. గత ఏడాది ఇదే విత్తనం వేసి దిగుబడి రాక నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారని అన్నారు.

2లో..

## అంగరంగ వైభవంగా తిరుగుపండగ





2 లో..

- ఊరిలోని సమ్మక్క గుడిలో ప్రత్యేక మొక్కులు
- భక్తులతో కిక్కిరిసిన గద్దెలు
- తల్లులకు పూజారుల మొక్కులు
- అంగరంగ వైభవంగా గుడులను అలంకరించిన ఆడబిడ్డలు

తాడ్వాయి, ప్రబాతవార్త (19 ఫిబ్రవరి): మినీజాతర అనంతరం వారానికి మేడారంలోని సమ్మక్క పూజారురులు తిరుగు పండుగను నిర్వహించారు. సమ్మక్క పూజారుల అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, సమ్మక్క పూజారి మునెందర్ ఇంటి నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి డోలివాయిద్యాలతో గుడికి చేరుకున్నారు. గుడిలో పూజారుల కుటుంభాలన్ని పూజలు చేసి మొక్కులు సమర్పించారు . గ్రామంలోని వారంతా కోల్లను, మేకలను తల్లులకు మొక్కారు. కొక్కెర కృష్ణ, మొనెందర్, సమ్మన్న, సురేందర్, వసంతరావు, బోజారావు, జనార్దన్ ఆడబిడ్డలు గుడిముందట రంగు, రంగుల పసుపు, కుంకుమలు పెట్టి అలంకరించారు.

# బడులకు నై ఎన్నికల ప్రచారానికి సై

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం జరుగుతున్న జరగబోయే పరీక్షలకు సిద్ధం కావలసిన విద్యార్థులకు వీరే చక్కగా పాఠాలు బోధించాలి... కానీ ఇప్పుడు ఈ ఉపాధ్యాయులే ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉంటున్నారు..రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా విద్యార్థుల చదువుకు భంగం వాటిల్లకుండా కేవలం టీచర్స్ యూనియన్ల మధ్య సాదాసీదాగా జరిగే ఎన్నికలు ఇప్పుడు రాజకీయ పార్టీల ప్రవేశంతో అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్నాయి.. నెల క్రితం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైనా గత 15 రోజుల నుండి కొందరు ఉపాధ్యాయులు బడులకు దుమ్మా కొట్టి టీచర్ సంఘాల పేరుతో పగలంతా ప్రచారం రాత్రంతా పార్టీలతో బిజి బిజీగా ఉంటున్నారు.. ఈసారి ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ప్రైవేటు ఉపాధ్యాయులు సైతం ఓటు హక్కు రావడంతో టీచర్ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి..

**టీచర్ యూనియన్ల మధ్య హోరాహోరి ప్రచారం...**

ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీ ప్రచారం ఎలా ఉంటుందో ఇప్పుడు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కుడా టీచర్ యూనియన్ల మధ్య ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.. ప్రధానంగా ఒక్క పిఆర్టియు యూనియన్ నుండి నలుగురు అభ్యర్థులు పోటీ పడుతుండగా టి ఎస్ యుటిఎఫ్ నుండి ఒకరు కొందరు టీచర్లు ఇండిపెండెంట్ లు గా పోటీ చేస్తున్నారు..

**ఓవైపు పరీక్షలు మరోవైపు ఎన్నికలు..**

ప్రస్తుతం సీబీఎస్సీ పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి మార్చ్ 21 నుండి స్టేట్ సిలబస్ పదో తరగతి పరీక్షలు జరగబోతున్నాయి.. మిగతా తరగతులకు కూడా ఏప్రిల్ మాసంలో వార్షిక పరీక్షలు జరగబోతున్నాయి... కానీ ఈనెల 27న కూడా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగబోతున్నాయి. ప్రభుత్వ ,ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుపై దృష్టి సారించి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయవలసిన కొందరు ఉపాధ్యాయులు విద్య బోధన గాలికి వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండడంతో విద్యార్థుల చదువు ఎలా సాగుతుందోనని అటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు టెన్షన్ పడుతున్నారు.

**పట్టించుకోని ప్రభుత్వం ..విద్యాశాఖ అధికారులు**

లక్షల రూపాయలు వేతనాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులకు దుమ్మా కొట్టి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ,విద్యాశాఖ అధికారులు కూడా తమకేమీ పట్టనట్లు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు..

## కష్టజీవులకు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు

దుగ్గొండి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కష్టజీవులకు వ్యతిరేకంగా కార్పొరేటర్లకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని సీపిఎం జిల్లా నాయకుడు ఈసంపెల్లి బాబు అన్నారు.మండలంలోని గిర్నిబావిలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికాన్ని కాదు,పేదల్ని నిర్మూలించే బడ్జెట్ ఆర్ఎస్ఎస్ డైరెక్షల్లో అంబాని ఆదానీ తయారు చేసిన బడ్జెట్ అన్నారు.వ్యవసాయ రంగానికి సరిగా నిధులు ప్రకటిస్తే రైతు బ్రతుకుతాడన్నారు.రైతులు బ్రతుకుతే కంపెనీలు వ్యవసాయంలోకి రావన్నారు.విద్య వైద్య రంగాలకు ప్రధాన్యత ఇవ్వాలన్నారు.సంక్షేమానికి ప్రధాన్యత ఇవ్వాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు ప్రధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోళ్ల సాంబయ్య, మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల నరసింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, కొంగర నరసింహస్వామి, తాళ్లపెల్లి రవి, చల్ల నరసింహారెడ్డి, కోడెం రమేష్, తాళ్లపెల్లి కమల్, యార కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.




## హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల పోస్ట్‌కార్డుల ఉద్యమం



గార్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తు మండల అద్యక్షులు షేక్ జానిమియా అద్యక్షతన చేపట్టిన పోస్ట్‌కార్డుల ఉద్యమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమ్రాజు జగదీష్ పాల్గొని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పోస్ట్‌కార్యాలయంలో జానిమియా ఆద్వర్యంలో హామీలు అమలు చేయాలని ఉద్యమకారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్ట్‌కార్డులు ఉద్యమం చేపట్టారు. ఈసందర్భంగా జగదీష్ మాట్లాడుతు ఎన్నికల మెనిఫెస్టోలో ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఖర్చు, ఫెన్షన్ 25000 రూపాయలు, గుర్తింపు కార్డులు, బస్సు, రైలుపాస్‌లను అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోత్ సక్రు, శివాజీ, జడ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నాగాచారి, ఇర్రిరవి, బాదం సురేందర్, రుక్మారావు, సునిత, మల్లిబాబు, యాకూబ్‌పాష, శ్రీను, తదితరులున్నారు.

## అడుగంటిన పాఖాలయేటికి శ్రీరాంసాగర్ కాలువనీటిని విడుదల చేయండి

గార్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:

వేసవి కాలం ప్రారంభం కాకముందే గార్ల మండల పరిధి రాంపురం సమీపంలోని పాఖాలయేటిలో నీరులేక అడుగంటి పోవడం, దీంతో ఒకవైపు రైతులు సాగునీటికై ఆందోళన, పశువులు తాగునీరు లేక అలమటిస్తున్నాయని ప్రభుత్వం, జిల్లా అధికారులు చొరవచూపి శ్రీరాంసాగర్ కాలువనీటిని పాఖాల యేటికి విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సామవేశంలో పాల్గొని మాట్లాడారు. పాఖాలయేటి పరివాహక ప్రాంతంలో 300ఎకరాలకు పైగా యాసంగి పంటను సాగుచేసుకుంటున్నారని తెలిపారు. వానాకాలంలో కురిసి వర్షాలకు యాసంగిలో నీటి ఎద్దడి ఉండదనే నమ్మకంతో రైతులు ఆశపడి సాగు చేసుకోవడంతో ఎండకాలం ప్రారంభం కాకుండా నీరు అడుగంటి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వరిపంట ఎదిగిన సమయంలో పంటకు నీరు




అందకపోతే ఎండిపోయే ప్రమాదం ఉందని, పెట్టిన పెట్టుబడి కాస్తా నీటిలో పోసినట్లే అవుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులకు సాగునీటితో పాటు పశువులకు తాగునీరు దొరకకా పాడిపశువులు అల్లాడుతున్నాయని రైతుల కష్టాలను, పశువుల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. లావూడ్య భీముడు అద్యక్షతన ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగంలోకేష్, ఇరుగు వెంకటేష్, యశ్వంత్, తదితరులున్నారు.

## మాజీ కౌన్సిలర్ భర్తను హతమార్చిన గుర్తు తెలియని దుండగులు..



మొదటిపేజీ తరువాయి

ఆయన గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థ పై జిల్లా కోర్టులో కేసులు వేశారు. ఆయనపై గతంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదై జైలు జీవితం కూడా గడిపాడు.

**దోషులను కఠినంగా శిక్షించాలి.. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ఇది సరైన సంప్రదాయం కాదు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న. దోషులను కఠినంగా శిక్షించాలని పోలీసువారిని, జిల్లా ఎస్పీని కోరుతున్నామన్నారు.




## మొక్కజొన్న కుంభకోణంపై కలెక్టర్ దృష్టిసారించాలి..



మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది కూడా రైతులు వేయబొమని చెప్పినప్పటికి దిగుబడి రాకపోతే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేసారు. మాన్ సెంట్, హైటెక్, సింజెంట విత్తన కంపెనీల ఏజెంట్ల మాటలు నమ్మి మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపోయమని రాచపల్లి, మొట్లగూడెం రైతులు తెలిపినారని అన్నారు.రాజకీయ పార్టీల ముసుగులో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ రాజకీయాల్లో కొనసాగడం సిగ్గు చేటన్నారు. రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకొని పబ్బం గడుపుతు న్నట్లు మండిపడ్డారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నేరుగా రైతు ఖాతాలోనే వేయాలని డిమాండ్ చేశారు.ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.మొక్కజొన్న కుంభకోణం పైన సమగ్రవిచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ని కోరినారు. రెండు మండలాల్లోని మొక్కొజొన్న రైతులు కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు.నాయకులు కుంజ మహేష్, పాయం రాంబాబు, ప్రవీణ్, పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు ఉన్నారు..

## అంగరంగ వైభవంగా తిరుగుపండగ

మొదటిపేజీ తరువాయి

**అదెవిదంగా కన్నెపెల్లిలో..**

కన్నెపెల్లిలోని పూజారులు కాకసారయ్య ఆధ్వర్యంలో సారమ్మ గుడిలో మొక్కులను తీర్చుకున్నారు. అందరిని సల్లంగా సూడాలని దేవతకు మొక్కులు సమర్పించారు. కాక అమృత, కాక కీరణ్, కాక శ్యామ్, తదితరులు, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కిక్కిరిసిన భక్తులు..**

మినిజాతరకు భక్తులు అధికంగా వచ్చారు. తిరుగుపండుగకు ఊహించిన విధంగా కాకుండా ఎక్కువగా భక్తులు తరలివచ్చారు. గద్దెలపై ఊపిరాడని విధంగా భక్తులు వచ్చారు. పోలీసులు సైతంభద్రతా చర్యలను చేపట్టారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేశారు. భక్తులతో రోడ్లన్ని నిండిపోయాయి.పొరుగురాష్టాలకు చెందిన ప్రముఖులు వాహనాలలో మేడారం వచ్చారు.

# ఎదురెదురుగా బైక్ లు ఢీ

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



పసర గ్రామపంచాయతీ పరిధిలో ని రాంపూర్ బద్దం మోహన్ రెడ్డి పొలం సమీపంలో బుధవారం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. మెద్దుల గూడెం గ్రామానికి చెందిన మాడ జగ్గారావు, వయసు 30 సం" పసర గ్రామం నుండి కూరగాయలు కొనుక్కొని వాహనంపై వెళు తుండగా, పసర గ్రామానికి చెందిన పూజారి నరసయ్య గౌడ్, వయసు 70 సం" పసర రాంపూర్ తాటికల్లు మండవ నుండి కళ్ళు అమ్ముకొని తన ద్విచక్ర వాహనం పై వస్తున్నాడు. ఈ క్రమంలో రాంపూర్ బద్దం మోహన్ రెడ్డి పొలం సమీపంలో సుమారు రాత్రి 7 గంటల సమయంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

*కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని విలాసాగర్, గంగారం గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈమేరకు వారు తెలిపిన వివరాల మేరకు బుధవారం మధ్యాహ్నం 1గంట సమయంలో సిబ్బంది యుక్తంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ తడాండ్ల సందీప్, యజమాని తాళ్ల శేఖర్ ట్రాక్టర్‌ని విలాసాగర్ గ్రామం వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ..సరైన వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినచో అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

# గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు

*కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

కాటారంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ బుధవారం తెలిపారు. ఈమేరకు వారు తెలిపిన వివరాల ప్రకారం..కాటారంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా సిలువేరు లక్ష్మీ అనే మహిళ ఇంటిలో 5లీటర్ల గుడుంబా దొరికినట్లు తెలిపారు. ఈమేరకు అట్టి గుడుంబాను స్వాధీనం చేసుకొని సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ..ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేసిన, అక్రమంగా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం.అభినవ్ హెచ్చరించారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ను నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం పట్టు కున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాటారం మండలకేంద్రంలోని బొప్పారం క్రాస్ వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా చేరుకునే సరికి టాటా ఏసీ ట్రాలీలో సుమారు 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వేసుకొని గారేపల్లి వైపు వస్తుందని నిర్ధారించు కొని బియ్యం తరలిస్తున్న డ్రైవర్ మంతెన రమేష్, వాటిని సేకరించి తరలిస్తున్న తాళ్లపల్లి సమ్మయ్యలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అభినవ్ తెలిపారు.

# 110 సంవత్సరాల శతాబ్దపు వృద్ధిరాలు మృతి

### ఐలమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ కలెక్టరేట్ ఫిబ్రవరి 19 ప్రభాత వార్త** వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ ప్రాంతంలో 110 సంవత్సరాల వృద్ధిరాలు మృతి చెందిన సంఘటన ఖిలా వరంగల్ తూర్పుకోటలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన ప్రకారం ఖిలా వరంగల్ మండలం తూర్పుకోట కు చెందిన కందిమల్ల ఐలమ్మ (110) మృతి చెందారు ఆమె మృతి వార్త దవణాల వ్యాపించడంతో నగరంలోని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తండోపతండాలుగా తరలివచ్చి ఐలమ్మ పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు ఐలమ్మ కు ముగ్గురు కొడుకులు కోడళ్ళు ముగ్గురు కూతుళ్ల అల్లుళ్ళు మనుమలు మనవరాళ్ళు ముని మనవలు ముని మనవరాలు మొత్తం 210 మంది కుటుంబ సభ్యులు కలిగి ఉండడం మరో విశేషం. ఐలమ్మ మరణ వార్త విని శోకసముద్రంలో మునిగిపోయారు దీంతో ఖిలా వరంగల్ తూర్పుకోటలో విశాధ ఛాయలు అలుముకున్నాయి ఐలమ్మ మృతి చెందారని వార్తా సమాచారం అందుకున్న వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఐలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఐలమ్మ అంతిమయాత్రలో వరంగల్ నగరంలోని వివిధ ప్రాంతాల బంధుమిత్రులతోపాటు ఉమ్మడి వరంగల్ నుండి ఆమె అభిమానులు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు తెలిపారు.....

# ప్రగతిసింగారం లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన

*శాయంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*



శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామంలో పోలీస్ జాగృతి కళా బృందంచే ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ,డయల్ 100 పై గ్రామంలోని ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ కానిస్టేబుల్ రవీందర్ ,సతీష్ ,జాగృతి కలబృందం వారు పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*



వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ అని, లక్ష్యసాధనకు యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ధర్మరక్ష సమితి నాయకులు నార్సింగ్ రాజు, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయకార్యదర్శి గరిషె శేఖర్ సూచించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం లోని గుండ్లాంపల్లి గ్రామంలో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ తన పాలనలో అనేక నూతన సంస్కరణను తీసుకొచ్చి ప్రచారంజక పాలన చేశారన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని పతనం చేసి హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత ముద్దుబిడ్డ శివాజీ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొయగూర నర్సింహా, సింగిల్విండో మాజీ డైరెక్టర్ భీమిడి చిన్న వెంకట్ రెడ్డి, నాయకులు మారగోని అంజయ్య, మారయ్య, చెరుకుపల్లి సాయిలు, బుస్సు మధుసూదన్, బత్తుల నర్సింహా, రెడపాక సురేష్, బత్తుల సైదులు, వెల్లంకి ప్రేమ్ కుమార్, కుంభం బలరాం, కళ్లెం రమేష్, కొయగూర సైదులు, నల్లగంటి శ్రీరాములు పాల్గొన్నారు

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నకిరేకల్ బైపాస్ నందు ఘన స్వాగతం



**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 19** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్ పల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరకు వెళ్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శ్రీ శ్రీ సినిమాటోగ్రఫీ శాఖమంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి నకిరేకల్ పట్టణంలోని బైపాస్ నందు స్వాగతం పలికిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డిఅనంతరంభారీకాన్వాయ్‌తో జాతరకు బయలుదేరారు...

# పరామర్శించి.. ఆర్థిక సాయం చేసి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*



ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందిన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చేపూరి బాబూరావు కుటుంబాన్ని అగ్రామానికి చెందిన మర్రి గోపాల్ రెడ్డి బుధవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుడి ఇద్దరు కూతుళ్ల చదువులకు సహకరిస్తానని, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాబురావు కుటుంబాన్ని దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రూపని వెంకన్న ఇటీవల మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి మృతుడి కుటుంబానికి పంపించిన రూ.5వేలు నగదును ఆపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకూరి వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, మాజీ వార్డు సభ్యుడు మామిడి నగేష్ గౌడ్, ప్రధానకార్యదర్శి రుద్రారపు లక్ష్మణ్, కోశాధికారి దేశపాక శ్రవణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేష్, సీనియర్ నాయకులు మామిళ్ళ దానయ్య, శిరసు ముత్యాలు, చిలివేరు కృష్ణ, మెట్టు నర్సింహ, రూపని రాములు, రూపని శివ తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Durgam Raj Kumar S/O Durgam Odaiah R/O 4-77 Krishna Colony Bhupalpalle Jayashankar Bhupalpally Telangana - 506169, have changed my name to **Mandala Raju Reddy** (Ro.No.43477)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# రైతు సంక్షేమ పథకాలను అమలు చేయాలంటూ సిపిఐ ధర్నా

*గరిడేపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త*

:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలోని రైతు వేదిక వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వ్యవసాయ కార్యాలయంలో ఏఈవో త్రివేణి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా అందరికి ఇవ్వకుండా కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు.అన్నం పెట్టే రైతుల విషయంలో ప్రభుత్వం ఈ విధమైన వైఖరి అలంభించడం సరికాదన్నారు.రైతుభరోసాను నిలిపివేయడం ప్రభుత్వానికి తగదని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి రైతుల రుణాలన్ని మాఫీ కాలేదన్నారు.రుణమాఫీ పూర్తి కాకుండానే పూర్తయిందని కొంతమంది



మంత్రులు చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,కుందూరు వెంకటరెడ్డి,పంగ సైదులు,మెండె లింగరాజు,షేక్ ఖాసీం,ం ామాచారి,రామచంద్రయ్య,షేక్ పెద్దఖాసీం,పసుపులేటి సైదులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

*గరిడేపల్లి,ఫిబ్రవరి19,*

,వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు ఫించన్లు వెంటనే మంజూరు చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ కె యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పందిరి వీరారెడ్డి అధ్యక్షతన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాకుబ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు.ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు కొత్త పెన్షన్ల ఊసే లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన కొత్త పెన్షన్ల విషయంలో ఎలాంటి సమాధానం చెప్పకపోవడం బాధాకరం అని చాలా మంది వికలాంగులు వృద్ధులు వితంతువులు కొత్త పెన్షన్ కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త పెన్షన్ విషయంలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం స్పష్టమైన ప్రకటన చేయాలని రుణమాఫీ కూడా వెంటనే అమలు చేసి భూమిలేని పేదలందరికీ సంవత్సరానికి 12,000 రూపాయలు అమలు చేయాలని 2024లో నవంబర్ డిసెంబర్ నెలలో పనిచేసిన వారికి అనే నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.జాబ్ కార్డు లేని కార్మికులందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని రేషన్ కార్డుల విషయంలో ఒక స్పష్టత తీసుకురావాలని యాకుబ్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మార్కపొడి వీరస్వామి,జీలకర్ర పెంటయ్య,పందిరి వీరారెడ్డి,నాగవల్లి రాంబాబు,అప్పారావు,కుమ్మజుడ లింగయ్య,పోలేపల్లి లచ్చయ్య,నాగవల్లి గోపి,భారతి,మంగమ్మ, హుస్సేన్ అమ్మ,ు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సారధ్యంలో 20వ తేదీన మేళ్లచెరువు జాతర సమీక్ష సమావేశం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో 20వ తేది గురువారం ఉదయం హుజూర్‌నగర్ ఆర్డీవో అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సారధ్యంలో మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహో ్మత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్లపై వివిధ శాఖలకు కేటాయించిన పన్నుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని బుధవారం తహసిల్దార్ పోలేని జ్యోతి తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జాతర కమిటీల సభ్యులు, ధర్మకర్తలు, గ్రామపెద్దలు,సేవా సంఘాల సభ్యులు సమావేశంలో పాల్గొనాలని భక్తులకు సౌకర్యాలఏర్పాట్ల గురించి శ్రద్ధ తీసుకోవాలని తహసిల్దార్ కోరారు.

# మేళ్లచెరువు జాతర అన్న ప్రసాదం ఏర్పాటుకు షీల్డ్ టెండర్లు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగిన సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొ ండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతరలో 5రోజులు అన్న ప్రసాద వితరణ నిర్వహించుటకు ఆసక్తిగల వారు ఈ నెల 20వ తేది, 21వ తేదీలలో షీల్డ్ టెండర్లు తమ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. ఇట్టి టెండర్లను 22వ తేది జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టెండర్లను ఓపెన్ చేసి అన్న ప్రసాద వితరణ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల వారు టెండర్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు,జా తర కమిటిల సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# జై శ్రీరాం ఫౌండేషన్ సాయం

*రాజాపేట, ఫిబ్రవరి 19*

ఉప్పరి నర్సయ్య (గుడ్డి)(బంటుగూడెం)లో మృతి చెందగా బుధవారం ఆ కుటుంబనికి జై శ్రీరాం ఫౌండేషన్ వారు 5000 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చెలమపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య,బెడిదే కృష్ణ,చింతం వేణు, దిడ్డి నరయ్య,బురుగు శేఖర్,సంగం మధు,కోయ మధు,గడ్డం కృష్ణ,కర్రె కనుకెయ్య కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగణపతిస్వామివారి సన్నిధిన అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*




స్థానిక అరకల గణపతి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా హోమములు, అభిషేకములు, అర్చనలు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగాజరిగాయి.ఈ కార్యక్రమాల్లోకొంకపాకరాధాకృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజ యశర్మ,స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బల్ల ఉపేందర్ రావు మాట్లాడుతూ శివాజీ ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం అని అన్నారు. శివాజీ మహారాజ్ ఈ దేశం పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్క విద్యార్థి ఉనికి ఉచ్చుకోవాలని స్వార్థాన్ని స్వార్థాన్ని వీడి దేశం కోసం పనిచేసే నైజాంని అలపర్చుకోవాలని అన్నారు. దేశం మనకేమిచ్చిందని కాదని దేశం కోసం మనం కూడా కొంత ఇవ్వడానికి సన్నద్ధం కావాలని, యువత, విద్యార్థులు ఇలాంటి దేశభక్తుల జీవిత చరిత్రను చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశ శ్రీనివాసచారి ,పలుగుల సతీష్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, శ్రీ రామ్భట్ల మాధురి, భాషట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమోళి, విద్యార్థులు పాల్గొన్నారు

# కోడి పందెం రాయుళ్ల అరెస్ట్

*మోదునేరేడుచర్ల ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న 8 మందిపై కేసు నమోదు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ బుధవారం సాయంత్రం తెలిపారు. బహిరంగంగా కోడిపందాలు ఆడుతున్నట్లుసమాచారం అందడంతో దాడి చేయగా ఆరుగురు జూదరులు పట్టుబడగా మరో ఇరువురు పరారైనట్లు తెలిపారు. మొత్తం ఎనిమిది మంది పై కేసు నమోదు చేసి వారి నుండి 4 వేల నగదు , 6 మోటార్ సైకిళ్లు, 2 కోడిపుంజులు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

*గరిడేపల్లి,ఫిబ్రవరి19, ప్రభాతవార్త*



:త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్ష పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి కోరారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ హెడ్మాస్టర్, సీనియర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో జిపిఏ 10/10 సాధించిన విద్యార్థులకు రూ.1116 నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం నరసకుమారి,లైన్స్ క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్,నైస్ కప్ సభ్యులు చిత్రం విశ్వనాథం,సరికొప్పుల నాగేశ్వరరావు,బండి బుద్ధారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలకు జిల్లా జట్లు ఎంపిక

*గరిడేపల్లి, ఫిబ్రవరి 19,5 ప్రభాతవార్త :*

మండలం లోని రాయని గూడెంలో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు సూర్యాపేట జిల్లా బాలబాలికల జట్లు ఎంపికైనట్లు జిల్లా కమిటీ చైర్మన్ బి భూలోకరావు, కన్వీనర్ కర్తయ్యలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన జిల్లా బాలికల జట్టులో నామవరం గ్రామానికి చెందివిన దీక్షిత,బి వైష్ణవి,ళి తేజశ్రీ,వి వర్షిత తీ అక్ష రం,మఠంపల్లి,ని మేఘన, దామర, ళీ పవిత్ర ,కోదాడ, లీసాహిత, మునగాల, జుసంజన,మర్రిగూడెం రీ నందిని, రాయని గూడెం గీ నేహ ,దామర శిమనిషా, రాయని గూడెం గ్రామానికి చెందినవారు ఎంపికయ్యారు. వీరితోపాటు బాలుర జట్టు కూడా ఎంపికైంది. సూర్యాపేట జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ఎంపికైన బాలురు రీ మనోజ్ యాదవ్,యాతవాకిళ్ళ ,శి నరేంద్ర, బూరుగడ్డ, బి సాయిరాం, అమరవరం, ళి చందు, నెమలిపురి, తీ వరుణ్ , నేరేడుచర్ల, దీ విష్ణు, వెరికిపల్లి,లీ పవన్ , వెరికి పల్లిశి శివ, అమరవరం,ళీరీ నయీమ్ రఘునాథపాలెం, తీ దుర్గాప్రసాద్ , జాన్ పహాడ్, వి సాయి, వేరకపల్లి గి సిద్దు తిరుమలగిరి, పవన్ తుంగతుర్తి( స్టాండ్ బై ) బాలికల టీమ్ కోచ్ గా మేళ్లచెరువుకు చెందిన శ్రీజ, హుజూర్నగర్ కి చెందిన రాధ మేనజర్ గా వ్యవహరిస్తారని, బాలుర టీం కి కోచ్గా ఆత్మకూరుకు చెందిన మాధవరెడ్డి, బరాకత గూడెం గ్రామానికి చెందిన శ్రీకాంత్ మేనేజర్ గా వ్యవహరిస్తారని వారు తెలిపారు.

# నర్సరీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వేపలమాదారంలో నర్సరీలను బుధవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడు తూ నర్సరీల పెంపకం పట్ల గ్రామ పంచాయితీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఏపివో కన్నెకంటి శైలజ,అంబటి రాంబాబు,పందిళ్లపల్లి గురవారెడ్డితోపాటు వన సేవకులు, గ్రామపంచాయితీ సిబ్బ ంది పాల్గొన్నారు.



## వరంగల్ వన్ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతులు

**ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*ఫిబ్రవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*
ఆర్టీసీ వరంగల్ 1 డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు పవర్ శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను ఉద్దేశించి డి. విజయభాను మాట్లాడుతూ ఆర్టీసీలో అత్యున్నత ఫలితాలు సాధించడానికి ఈ శిక్షణ తరగతులు ప్రారంభించామని అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల భాగస్వామ్యం, ప్రయాణికుల యొక్క సహా అనుభూతి, ఉద్యోగుల దృఢ నిశ్చయం తదితర అంశాలతో ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లో ఎండి వి. సజ్జనార్ ఆదేశాలతో ఈ పవర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్టిసి రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. ఉన్న తక్కువ సిబ్బందితోనే, ఉన్న తక్కువ బస్సులతోనే అత్యున్నత ఫలితాలు సాధించటం కొరకు దృఢ సంకల్పంతో ముందుకు వెళ్ళుటకు ఈ పవర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా డ్రైవర్ కండక్టర్లకు ప్రయాణికులతో సత్సంబంధాలు మరింత మెరుగుపరచు కొనుటకు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను మరింత ఆదరించే విధంగా ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందే విధంగా ఉండేందుకే ఈ శిక్షణా తరగతులు ప్రారంభించామని అన్నారు. ముఖ్యంగా కండక్టర్లు డ్రైవర్లు ప్రయాణికులతో సంబంధాలు ఎంత ఎక్కువగా ఉంటే, అంత బస్సు ప్రయాణికుల సంఖ్య గండియంగా పెంచుకొని ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడే విధంగా ఈ శిక్షణ తరగతులు ప్రారంభించామని అన్నారు. అంతేకాక ఆర్టీసీ ఉద్యోగుల పరిరక్షణ కొరకు ముఖ్యంగా డ్రైవర్ల పరిరక్షణ కొరకు సేఫ్టీ వార్డెన్ లను ప్రతి డిపోలో నియమించామని అన్నారు. వారు డ్రైవర్ యొక్క అలవాట్లను, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధను, మరియు కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు మెరుగుపరచుకొనుటకు, వారి ఉద్యోగం పట్ల శ్రద్ధ వహించి డ్రైవింగ్ సమయంలో ఎటువంటి ఆలోచన లేకుండా ఉండుటకు ఎప్పటికప్పుడు వారి పరిస్థితిని వారికి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయుటకు సేఫ్టీ వార్డెన్ లను నియమించినట్లు తెలిపారు. అంతేకాక ఉద్యోగుల ఆరోగ్యం బాగుండుట కొరకు ప్రతి డిపోలో ఇద్దరు హెల్త్ వాలంటీర్లను నియమించినట్లు తెలిపారు. ఈ హెల్త్ వాలంటీర్లు డిపోలో ఎప్పటికప్పుడు ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారని, వారికి బీపీ షుగర్ తదితర చెకప్ లు చేస్తూ వారిని ఆరోగ్యంగా ఉండేవిధంగా హెల్త్ వాలంటీర్లు శ్రద్ధ తీసుకుంటారని అన్నారు. ఈ విధంగా ఉద్యోగుల సంక్షేమంతో పాటు వృత్తిలో వారి నియమ నిబంధనను సక్రమంగా నిర్వహించే విధంగా ఆర్టీసీ మరింత అభివృద్ధి చెందే విధంగా ఈ శిక్షణ తరగతులు జరుపుతున్నామని, ఈ తరగతులు ప్రతి డిపోలో ఉన్న ఉద్యోగులందరికీ ఉంటుందని ప్రతిరోజు ప్రతి డిపోలో 40 మంది ఉద్యోగులకు ఈ పవర్ క్లాసులు ఉంటాయని అన్నారు. ఈ క్లాసుల నిర్వహణ ప్రతి డిపోలో డిపో మేనేజర్లు తీసుకుంటున్నారని అన్నారు. ఈరోజు వరంగల్ వన్ డిపో లో జరిగిన ఈ పవర్ ప్రోగ్రాం లో వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, అసిస్టెంట్ మేనేజర్ ( ట్రాఫిక్) సంతోష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) శ్రీనివాసులు మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

**హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి.**

*శాయంపేట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*
విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని బుధవారం హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్, టాయిలెట్స్, తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు, ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రిడిన్నర్, మెనూ ప్రకారం పక్కాగా అమలు చేయాలని నాణ్యమైన ఆహార పదార్థాలను వెంట వెంటనే తయారుచేసి



అందించాలన్నారు. విద్యాసంస్థలలో ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రతి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని వెల్లడించారు. పిల్లలకు షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు, వారి యొక్క వ్యక్తిగత వివరాలు, ఆరోగ్య విద్య విషయాలపై ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలని వసతి గృహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, పిల్లలతో భోజనం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో నీటి కొరత ఉండడంతో, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ మిషన్ భగీరథ డిఈ, ఏఈ తో మాట్లాడి నీళ్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ తనిఖీల్లో అదన కలెక్టర్ వెంట పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ, తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ప్రిన్సిపల్ రేవతి ఉన్నారు.

## మా జీవితానికి సంతృప్తి. .. ఎన్నో జన్మల పుణ్యఫలం..! ఇది మా అదృష్టం. ..

**శాయంపేట మాజీ జెడ్పిటిసి వంగల రమాదేవి నారాయణరెడ్డి.**

*శాయంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*
శాయంపేట మండలం కొప్పుల గ్రామం లో పుట్టినందుకు, జీవితంలో ఒక్కసారి వచ్చే బృహత్ కార్యమునకు ఈ గడ్డకు సేవ చేసుకునే భాగ్యం కలిగించినందుకు, ఆత్మసంతృప్తి చెందిందని మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లి లాంటి పుట్టిన ఊరుకు సేవ చేసే భాగ్యం లభించినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. చరిత్రలో నిలిచిపోయే మరుపురాని మహోత్సవాన్ని నిర్వహించే భాగ్యం కలిగించిన సంస్థ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి బృహత్ కార్యాన్ని మా చేతుల మీదుగా జరిపించీ, అపురూపమైన జ్ఞాపకాన్ని అందించిన ఆ భగవంతునికి, అన్ని కులాల పెద్దలకు, సమస్త ప్రజానీకానికి, ప్రజాప్రతినిధులకు, అన్ని వర్గాలకు, కొప్పుల గ్రామ బిడ్డలందరికీ పేరుపేరునా కృజ్ఞత అభీవందనాలు తెలియజేసారు. నాలుగు రోజులు కన్నఊరి ఒడిలో సేదదీరి సల్లంగా దీవించు తల్లీ.. అంటూ గ్రామ దేవతలను వేడుకుంటూ మూలాలు మర్వకుండా, అంతా ఆ చెట్టు నీడలో కలిసే



ఘట్టానికి ప్రతి ఒక్కరు తరలివచ్చిన సందర్భం లో ప్రతిష్ఠించుకున్న మహాకార్యంలో మాతో పాటు తన్మయత్వం తో మురిసిపోయిన ఊరి జనులందరికీ, బంధుమిత్రులు కి వందనాలు, శ్రీ లక్ష్మీ భూలక్ష్మి సమె శితలాంబ( బొడ్రాయి), పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతష్ఠ మహోత్సవంనా గ్రామ దేవతలారా.. తల్లులరా.... మాకు ఇంతటి మహత్కార్యాన్ని జరిపే శక్తిని ప్రసాదించినందుకు, మాకు సహకరించి ప్రోత్సహించిన యావత్ ప్రజానీకానికి శతకోటి ప్రణామాలు, మా సల్లని తల్లులారా..నీ బిడ్డలు ఏడున్నా కాపాడుకుంటూ మమ్మల్ని సల్లంగా దీవించడమ్మా అంటూ...పెంచి పెద్ద చెసి ఈ ఊరికి మళ్ళీ మళ్ళీ వస్తూ మీ యొక్క మూలాలను మరువకుండ ఫలాలు ఎక్కడ పొందిన ఆ పలన్ని అందించే వటవృక్షం ఐనటువంటి మన గ్రామం నీ మరువకుండ.... రెక్కలు వచ్చినా పక్షీ తన జీవనం కోసం గుడును వీడి వెళ్ళి తిరిగి వచ్చినట్టు...యాడాది కి ఒకసారి ఐన మన గుడూలాంటి గ్రామాన్ని ఫలకరించుకుంధాం, ఆ గూడును కాపాడుకుందాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## భారతదేశపు గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్**

*ఫిబ్రవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*
బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం రోజున నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. భారతదేశపు గొప్ప యోధులలో ఛత్రపతి ఒక్కరని కొనియాడారు. హైందవ జాతీ వీరుడని కీర్తించారు. మొగలులను ఎదురించిన నిలిచిన ధీరుడని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, కోటేశ్వర్ రావు, నాయకులు బుద్దె వెంకన్న, రామ్మూర్తి, రఘు, శ్రీనివాస్, అజయ్, రాజు, స్నేహిత్, అభి, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ను ఘనంగా సన్మానించిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ

*ఫిబ్రవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*
ఆర్టీసీ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి. నిరంజన్ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ నూతన కమిటీ బుధవారం ఆర్ఎం డి. విజయభాను ను ఆయన కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. నిరంజన్ నూతనంగా ఏర్పడిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ నూతన కమిటీలోని ప్రతి ఒక్కరిని ఆర్ఎం డి. విజయభానుకు పరిచయం చేయిస్తూ లెటర్ హెడ్ ను అందించారు. నూతన కమిటీకి సహకారం, ప్రోత్సాహం అందించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరంజన్ ఆర్ఎంను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ ఆర్టీసీలో అత్యధిక సంఖ్యలో బీసీ కార్మికులు ఉన్నారని ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్క బీసీ కార్మికుడు కష్టపడి పనిచేసి తెలంగాణ ఆర్టీసీని దేశంలో అత్యున్నత స్థానంలో నిలపాలని అన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం బాగా అమలు చేయాలని , తద్వారా ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని బీసీ కార్మికులు కోరారు. అనంతరం డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్ ను శాలువతో సన్మానం చేశారు. ఈ సన్మాన పరిచయ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ అడ్వైజర్ ఎంఎస్. రావు, రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. అంజనీదేవి, వేముల రవి, ఉపాధ్యక్షులు ఎం. మంజుల, రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ దద్దనాల ఉమాదేవి, కోశాధికారి పి. రాధిక, జి.ఎస్. పాణి, పరకాల డిపో ప్రెసిడెంట్ కె.దేవేందర్, సెక్రటరీ కె. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు

**ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి.**
**ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 28 వరకు జాతర నిర్వహణ.**
**భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**
**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.**

ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సంద ర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వ హించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధం, పార్కింగ్, రోడ్ల నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్స వ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత



వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రతి విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్.

**24/7 వినియోగదారులకు అందుబాటులో..**
**1912 నంబర్ కు విస్తృతంగా ప్రచారం.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



**ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమై న సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమ స్య తలెత్తి న 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. ద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజ్ , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరితంగా ఉన్న స్తంబాలు , వైర్లు తదితరవి . విద్యుత్ బిల్లు ల సమస్యలు అనగా : పేరు మార్పు , బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న .విద్యుత్ మీటర్లలో సమస్యలు, అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్. అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు. మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్య ల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు .ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు. 1)ముఖ్యమయి న కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరా కి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులని నిర్దేశించడం జరిగినదని ఆయన తెలిపారు. మండల్ అధికారుల ఫోన్ : 1)ములుగు :9440814942 2)మల్లంపల్లి :8333923909 3)వెంకటాపూర్ :9440814859 4)గోవిందారావుపేట:9440814857 5)తాడ్వాయి :7901678229 6)ఏటురానాగరం :9440814867 8)కన్నాయిగూడెం :7901678232 9)మంగపేట్ :9440814941 10)వాజేడు :9440159490 11)న.వెంకటాపూర్ :944081475

## అసంక్రమిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు**



**ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్స్, ఎన్ హెచ్ ఎం డిస్టిక్ డాటా మేనేజర్లో, అసంక్రమిక వ్యాధుల ప్రత్యేక డ్రైవ్ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈనెల20 తారీకు నుండి మార్చి 31 (40) రోజుల లో అసంక్రమిత వ్యాధులైన మధుమేహము, హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్లపై 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఇప్పటివరకు 76 శాతము స్క్రీనింగ్ చేశామని మిగిలిన 24 లక్ష్యాన్ని ప్రత్యేకమైన డ్రైవ్ లతో 100 చెయ్యాలని డాక్టర్లకు మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్కు మరియు ఆరోగ్య కార్యకర్తలకు తెలిపారు. ఎవరైతే అలసత్వంతో, 100 లక్ష్యాన్ని చేయరో, వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ ఎన్ సి డి కోఆర్డినేటర్ రెడ్డి, డిస్టిక్ డాటా మేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్.**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** బుధవారం నాడు ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టునగర్ గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,మోటార్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకార్మికుల చట్టాల గురించి, ఆస్తిహక్కు చట్టం గురించి, పొక్సో చట్టం గురించి,పిల్లలు బాధ్యతయుతంగా గౌరవ మర్యాదలతో మెలగాలని మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రావర్ల రాజ్ కుమార్,ఏజిపి బాలుగు చంద్రయ్య,ప్రధానోపాధ్యాయులు ఏ. చేరాలు, ఏ. పద్మావతి, స్వరూప, సరస్వతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారా ములుగు జిల్లాలో పత్తి కొనుగోలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా డిమాండ్**

***ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :***




ములుగు జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కనుక ములుగు జిల్లాలో ప్రతి పంట లేటుగా కావు దశలోకి రావడం జరిగింది. ఈ జిల్లాలో సుమారు 15000 ఎకరాల్లో పత్తి పంట సాగు అయిందన్నారు. సీసీఐ కొనుగోలు సాంకేతిక కారణాలతో బంద్ కావడం మూలంగా అమాయక రైతులు ఆర్థిక బలహీనలతో తక్కువ ధరకే స్థానిక వ్యాపారులకు అమ్ముకోవడం మూలంగా మద్దతు ధర రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ను ములుగు జిల్లాలో ఫిబ్రవరి నెల పూర్తి వరకు కొనుగోలు జరిగేటట్లుగా వెంటనే ప్రారంభించి జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసినారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా. లేనిచో రైతాంగమున సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వంలో హెచ్చరించారు.

## బస్టాండ్ ఆవరణం లో బైకులు పార్కింగ్ చేయరాదు

**ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు**

**ములుగు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణం లో బైకులు పార్కింగ్ చేయరాదని ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు హెచ్చరిక జారీ చేశారు. హనుమ కొండ నుండి ఏటూరునాగారం వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులకు వచ్చే ప్రయాణి కులకు ఇబ్బందులు ఎదుర్కొన వలసిన పరిస్థితి నెలకొన్నదని దీన్ని దృష్టిలో పెట్టు కొని ఫోర్ వీలర్ వాహనాలు కానీ టూ వీలర్స్ కానీ నిలపరాదని నిలిపిన చట్ట పరమైన చర్యలు తీసుకొన బడతాయని నిలిపినచో వాహనాలను సీజ్ చేయ బడతాయని ములుగు ఎస్సై ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## చిన్నబోయినపల్లి వే బ్రిడ్జి అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

..నిబంధనల మేరకే ఇసుక తరలించాలి..
ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ..
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..
ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్.



**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఏటూరునాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్, ఆదేశించారు. బుధవారం ఏటూరునాగారం మండలం లోని చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో నుండి వచ్చే ఇసుక నిల్వలపై ఆరా తీసి, ఇసుక లారీల వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. వే బ్రిడ్జి వద్ద పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, అధిక లోడ్ ఉన్న ఇసుక లారీలకు తక్కువ లోడింగ్ చూపిస్తూ బిల్లులు ఇచ్చి విక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమార్కులు ఎవరైనా జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనం లో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరునాగారం సీఐ ఏ శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్,మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లకల్లోలమైన అడవిని గాలి కొదిలే.?

**త,తూ మంత్రంగా టెండర్లు పెట్టి చేతులు దులిపె,**
**పైఅధికారుల పట్టింపు లేదనె ఆర,పనలు, కోట్లవిలువచేసె చేట్లను**
**గాలి కొదిలెను, ఆరుకిలోమిటల్ల అడవి కూలి ఆగమాగ మైపోయె.**
*తాడ్వాయి ప్రభాతవార్త (18ఫిబ్రవరి)*



అడవులు మానవుల మనుగడకు దోహద పడతాయనె మాటలకు సార్థకం లేకుండా చేస్తున్నారు. భూకంపతుఫానుకు కూలిన అడవిపై శ్రద్దలేకుండా పోవడం నిర్లక్షానికి నిలువుటద్దంగ దల్పనం మీస్తుంది. తాడ్వాయికి 6 మేడారానికి మధ్యలో అడవిలో ఈసంఘటన చోటుచేసుకుంది. అడవిలో ఇంకా కూలిన చెట్లు చాలా ఉన్నాయి. రోడ్డుకు కుడివైపున ఆరుకిలోమీటర్ల, ఎడమవైపున మూడుకిలో మీదర్లు కొండపర్తి దాక కూలిన అడవులు అట్లనె ఉన్నాయి. కొండపర్తిలో 20 ఇండ్లకూలిపోయాయి. ద్వంసమైన ఇండ్లను పరశీలించి గిరిజనులను ఓదార్చిన నాధుడే లేకపోలేదు. ఇప్పటికి సైతం ఇండ్లు అదేవిధంగా ఉన్నాయి. తాడ్వాయి సమీపంలో కూలిన చేట్లన్నీ గాలికి వదిలినట్లే ఉన్నాయి. రాష్టస్తాయిలోనె ఉన్నతాదికారులు పట్టిపట్టనట్లు ఉన్నారనె ఆరోపనలు వస్తున్నాయి.రాష్టంలోనె ఎక్కడ లేనివదంగా అడవిలో చెట్లు కూలికింద పడటం బారీగ నష్టం వాటిల్లడం అంతుపట్టని విదంగా ఉందంటున్నారు. తు,తు మంత్రంగా టెండర్లు పెట్టడం 25 శాతం మాత్రమె కలప దుంగహను కాంట్రాక్టర్ తీసుకెల్లడం జరిగిందంటున్నారు. ఎట్లాఉన్నచెట్లన్ని అదేవిదంగా ఉండటం శోచనీయంగా ఉందంటున్నారు. అటవీశాఖ పై అధిచారులు నిర్లక్షమే కారణమని ఆరోపనలు వస్తున్నాయి. కోట్లరూపాయల విలువ చేసెచెట్లను అధికారులు గాలికి వదిలి వేశారనె విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన అటవీశాఖ ఉన్నతాదికారులు కూలిన అడవులపై దృష్టిపెట్టాలని కోరతున్నారు.

## తల్లులకు.......
## తనివి తీర మొక్కులు!!

**కిక్కిరిసిన భక్తులతో గద్దెలు జంపన్నవాగూలో పుణ్య స్నా నాలు**
**,, భక్తలకు బారిభద్రత గా పోలీసులు ,**
**తిరుగువారం తొభక్తలకు చివరిమొక్కులు..**



**తాడ్వాయి ప్రభాతవార్త (19ఫిబ్రవరి)** సమ్మక్కసారలమ్మ దేవతలకూ భక్తులు బుధవారం తిరుగుపండుగ రోజున తనివితీర మొక్కులు సమర్పించు కున్నారు. తెలంగాణా జిల్లాలనుంచి యె కాకుండా చత్తీష్ గడ్,, మహరాష్ట, మద్య ప్రదేష్, ఒరిస్సా, ఇవియె కాకుండా, పొరుగుదేశాలకు చెందిన ప్రముకులు కూడ మేడారాన్ని సందర్శించి,దేవతలను దర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ తిరుగువారం పండుగకు బాగాపెరిగారు. మేడారం జాతరపరిసరాలల్లో ఎక్కడ చూసినా భక్తులె కనిపించారు. తిరుగుపండుగ మొక్కులు చివరివి కావడంతో భక్తులు కిక్కిరిసిపోయారు. పోటెత్తిన భక్తులతో జాతరపరిసరాలు నిండాయి. ఐటిడీఏ క్యాంపు ఆపీసు, చిలకలగుట్ట, ఆర్టీసి వైజంక్షన్ జంపన్నవాగు, చింతలక్రాస్ ఏరియాలలో భక్తులు విడిదిచేశారు. లక్షకుపైగా తరలివచ్చిన భక్తులతో తిరుగువారం మొక్కులు తనివితీర సమర్పించుకున్నారు. పోలీసులుబారీభద్రత,,,!! పోలీసులు భక్తులకు బారీభద్రత కల్పించారు. పస్రా సి ఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై ములుగు డి ఎస్పి రవీందర్, ఏటూరునాగారం ఏఎస్పీ బారీగా బలగాలను మొహరించారు. తిరుగూవారం పండుగకు భక్తులు బాగారావడంతో ట్రాఫిక్ జామ్ కాకుండా పటిష్టచర్యలు తీసుకున్నారు. ఎనిమిది క్లష్టర్లుగా పోలీసులు మొహరించారు. భక్తులు నిర్బయంగా దేవతలను దర్శించుకున్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా సభలను విజయవంతం చేయండి..

**–డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

**కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** డివైఎఫ్ఐ జిల్లా మహసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ బుధవారం పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..జిల్లాలో రెండు సంవత్సరాల పాటు వినూత్న కార్యక్రమాన్ని అనేక రకాల సమస్యలపై ముఖ్యంగా విద్యా, వైద్యం, ఉపాధి అంశాలపై నిరంతరం పోరాటాలను నిర్వహించిందన్నారు. అంతేగాకుండా పెరిగిన ధరలకు వ్యతిరేఖంగా నిరసన కార్యక్రమాలను చేసిందని,అదే కాకుండా మహిళల సమస్యలపై, దేశ వ్యాప్త సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. భవిష్యత్తులో భూపాల పల్లిలో కోల్ శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారం, జెన్కో సింగరేణి పరి శ్రమలు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న 75శాతం మంది యువకులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యలపై పోరాటాన్ని రూపొందించేందుకు మహసభలలో చర్చిం బోతున్నామని తెలిపారు. తగ్గుతున్న నైతిక విలువల అధ్యాయాన్ని పెంపొం దించేందుకు డివైఎఫ్ఐ నూతన వినూత్న కార్యక్రమాన్ని చేసేందుకు మహ సభలో రూపకల్పన చేయబోతుందని, దానికి మార్చి 25, 26 తేదీలలో జరిగే మహసభల విజయవంతానికి మేధావులు, పెద్దలు, శ్రేయోభి లాషులు జిల్లాలో ఉన్న ఉన్నత స్థాయి వర్గం విద్యార్థి యువజనులు, ప్రజలు ప్రతి ఒక్కరు ఆర్థిక, హర్థిక ప్రత్యక్ష పరోక్ష సహయ సహకారాలు అందించి మహసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు.



ఏటూరునాగారం వార్త

## ఇన్సెక్టిసైడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు చైతన్య సదస్సు

**మహదేవపూర్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా




మహదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో ప్రముఖ పురుగు మందుల తయారీ సంస్థ ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ వారు ప్రొడక్ట్ స్టీవార్డు షిప్ పేరున దేశ వ్యాప్తంగా రైతులకు పురుగు మందుల వినియోగంలో తీసుకోవలసిన భద్రత చర్యల గురించి వివరించారు. ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ మహమ్మద్ నిజాముద్దీనన ఆధ్వర్యంలో రైతు చైతన్య సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..పురుగు మందుల పిచికారి సమయంలో చేయవలసినవి, పురుగు మందులు కొనేటప్పుడు సరైన మందును ఎంపిక చేసుకొని పూర్తి వివరాలతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, పురుగు మందులు తసీఉకొని ప్రయాణం చేసేటప్పుడు వాటిని ఒక సంచిలో భద్రపరిచి ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచి జాగ్రత్తగా ప్రయాణం చేయాలని, పురుగు మందులను ఇంటి వద్ద ప్రత్యేకంగా అల్మారాలో భద్రపరిచి తాళం వేసి ఉంచాలని, ముఖ్యంగా పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలని, పిచికారి సమయంలో మందు డబ్బాకు జత చేసిన కరపత్రాన్ని లేదా లేబుళ్ల పూర్తిగా చదివి అందులో ఇచ్చిన సూచనలను పాటించాలని అవగాహన కల్పించారు. పురుగు మందులు స్ప్రే చేస్తున్న దగ్గర ఆహార పదార్థాలను ఉంచకూడదనే మొదలగు జాగ్రత్త చర్యల గురించి రైతు చైతన్య సదస్సులో తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పిట్టల ఉదయ్, తొగరి రాకేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన..

*ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*



మండలంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర స్పోర్ట్స్ పాఠశాల లో ప్రస్తుత పదవ తరగతి విద్యార్థుల యొక్క ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులను అబ్సర్వేషన్ టీమ్ హెడ్ కొయ్యడ మల్లయ్య, సభ్యులు కె భూమిరెడ్డి, సుమన్ లు పరిశీలించారు. తదనంతరం పరీక్షల సమయం లో ఎలాంటి ఆందోళన చెందకుండా, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టెల లింగస్వామికి ఇటీవల ఎడమ కాలికి గాయ మవ్వగా వైద్య చికిత్సలో కాలుని తొలగించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్ రెడ్డి ఆయనను బుధవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రుద్రారపు శ్రీను, ప్రధానకార్యదర్శి రుద్రారపు లక్ష్మణ్, కోశాధికారి దేశపాక శ్రవణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క గణేష్, పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ దానయ్య, పెరిక ఈశ్వరయ్య, చిలివేరు కృష్ణ, పొలిమేర శ్రీకాంత్, కందుకూరి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

### -డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి

*నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

ఆర్టీసీ నర్సంపేట డిపో సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆదాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అన్నారు.ఎండి.సజ్జనార్ ఆదేశాలమేరకు నర్సంపేట



డిపోలో ఫవర్ అనే శిక్షణా తరగుతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.ఇట్టి తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్ఎం(ఈ) కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని మరియు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎంఎఫ్ ప్రభాకర్, ఎస్డిఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏడిసి మల్లికార్జున్ మరియు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన ఇంటర్నల్ టీం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

చెన్నారావుపేట మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను బుధవారం ఇంటర్నల్ బృందం సందర్శించారు.ఈ మేరకు చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దార్థ గురుకుల పాఠశాలలను సందర్శించారు.ఈ



సందర్శనలో ఇంటర్నల్ టీం అధికారులు మనుపాటి పాపమ్మ,బోయినపెల్లి ప్రభాకరరావుల ఆధ్వర్యంలో టీం సభ్యుల సమక్షంలో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ పరిశీలనలో విద్యార్థుల అన్ని సబ్జెక్టుల ప్రాజెక్ట్ రికార్డ్సను పరిశీలించారు.సబ్జెక్టు ఉపాధ్యాయులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ టీం సభ్యులు రవి, సంతోష్ కుమార్, కృష్ణమూర్తి, యాకయ్య, కిషోర్, రజిని, రవీందర్, సిద్దార్థ పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం సీఆర్పీ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్

*నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నర్సంపేట మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బాలాజీ ఇంజనీరింగ్ కళాశాల నుండి బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజలక్ష్మిలు అభ్యర్థి సుందర్‌రాజ్ యాదవ్‌ను హారతితో ఆహ్వానించగా బీసీ సంఘాల నాయకులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ నర్సంపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హైస్కూల్లో,జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి అక్కడ ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను కలిసి మొదటి సారి జరుగుతున్న ఈ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నన్ను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, డ్యాగల శ్రీనివాస్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా కార్యదర్శి మరుపల వీరస్వామి, జిల్లా నాయకులు నీలారపు నరేందర్, సాంబరాతి మల్లేశం, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, గ్రామ అధ్యక్షురాలు ముంజు లక్ష్మి, నల్లబెల్లి మండల నాయకులు నీల సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, కొడకండ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

*నెక్కొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

అనుకున్న లక్ష్యాన్ని చేరుకోడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి హితవు పలికారు.నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌ను బుధవారం వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.10వ తరగతి విద్యార్థుల ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్ యొక్క తీరును విద్యార్థుల భోజన మెను చాటును [illegible] పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ



10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.పదిలో,పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు.మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో,ఆ ఆలోచన ఇప్పుడే అంకుర్పారణ చేసేసుకోవాలని అన్నారు.జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు.ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.కష్టపడుతూ ఇష్టపడి చదువుకోవాలన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.కార్యక్రమంలో తాసీల్దార్ రాజకుమార్, డిప్యూటీ తాసీల్దార్ రవి, జెడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ రంగారావు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన తహసీల్దార్

*నెక్కొండ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలోని మంచినీటి ట్యాంక్ వద్ద నెక్కొండ తాసీల్దార్ వేముల రాజకుమార్‌చే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అల్ల నేరేడు పండ్ల మొక్క నాటించారు.ఈ సందర్భంగా తాసీల్దార్ మాట్లాడుతూ మానవాలి పశుపక్షాదులకు చెట్టే మూలాధారం,కాలుష్య నివారించడానికి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి ప్రకృతికి పాటుపడుతున్న సమ్మయ్యను ఆదర్శంగా తీసుకొని యువకులు మీ ఇంటి వద్ద 1 పండ్ల మొక్కను నాటాలన్నారు.ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులర్పించారు.ఈ ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి, లాక సూరయ్య, పాల్గొన్నారు.



## మహిళలు క్రీడారంగంలో నైపుణ్యతను పెంచుకోవాలి

*సంగెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మహిళలు క్రీడా రంగంలో తమ నైపుణ్యతను పెంచుకోవాలని డాక్టర్ వంగల శోభారాణి రవీందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ క్రీడాలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలు మరియు పురుషులు కబడ్డీ జట్టుల ఎంపిక జిల్లా స్థాయి సెలక్షన్స్ ఇటీవల సంగెం మండల కేంద్రంలో నిర్వహించారు.ఇక్కడ ఎంపికైనా కబడ్డీ జట్టులకు వర్ధన్నపేట మండలంలో,వర్ధన్నపేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కబడ్డీ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపు కోచ్‌గా ప్రముఖ కబడ్డీ కోచ్ సీనియర్ పీటీ ఎస్కే హాసన్ క్రీడాకారులకు కబడ్డీ ఆటలోని మెలుకువలు ఆటలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి గెలుపు కోసం ట్రిక్స్ ఎలా ఉపయోగించుకోవాలి పలు



సూచనలతో గెలుపు కోసం ఆశక్తికరమైనటువంటి పలు సూచనలు చేస్తూ క్రీడాకారులకు ఎస్కే హాసన్ సుశిక్షితమైన తర్ఫీద్ ఇచ్చారు.బుధవారం చివరి ముగింపు కార్యక్రమానికి క్యాంపు నిర్వహణకు స్పాన్సర్స్ అందించిన డాక్టర్ కీ.శే.వంగల రవీందర్ రెడ్డి సతీమణి శోభారాణి మరియు వంగల రాజామమత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళ క్రీడాకారులను ఉద్దేశించి శోభారాణి మాట్లాడుతూ నేటీ నవీన సమాజంలో పురుషులతో పాటు అంతకంటే రెట్టింపుగా కేవలం ఒక్క ఆటల్లో కాకుండా అన్ని రంగాల్లోనూ కూడా మహిళలు రాణించినప్పుడే మహిళల్లో స్వశక్తి పెరిగి వారిలో ధైర్యసాహాసాలు పెరుగుతాయని ఆమె తెలిపారు.ఒక మహిళ సైంటిస్టు ఎంతో సహాసపేతం చేసి అంతరిక్షంలోకి వెళ్లి 8నెలలు భూమి పైకి రాకుండా ధైర్యం కోల్పోకుండా కఠోర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న మహిళ శిరోమణి సునిత విలియమ్స్‌కు ప్రపంచ దేశాధినేతలు అమె ధైర్య సాహాసానికి దాసోహం అయిపోయారని ఆమె అన్నారు.సమాజంలోని ప్రతి మహిళ కూడా అంతటి ధైర్యసాహసవంతురాలైన సునిత విలియమ్‌ను ప్రపంచంలోని ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని అన్ని రంగాల్లో మహిళలు రాణించినప్పుడే సమాజం పురోభివృద్ది చెందుతుందని అందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని ఆమె సూచించారు.ఇలాంటి క్యాంపులను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోని పట్టుదలతో కలిసికట్టుగా ఆటలో విజయాలు సాధించి తీరాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా గీసుగొండ, సెంగెం మండలాల జోనల్ కబడ్డీ క్రీడా అసోసియేషన్ అధ్యక్షులు మెట్టుపల్లి ఎలియా జట్టులో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.అనంతరం క్యాంపు నిర్వహించిన మహ్మద్ సాబీర్ హాలీ, పీటీ ఎస్కే హాసన్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పిడి నిరంజన్, శ్రీకాంత్, బి.అరుణ, అరెల్లి సతీష్, ఆరెల్లి నాగార్జున, బి.హారీష్, ఈ.పృథ్వీరాజ్, ఈ.పాండు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారం

*నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

నల్గొండ,వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి మొదటి ప్రధాన్యతకి వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం ఉంది,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శాసనమండలిలో మాట్లాడినాని,మార్చి 30,2019 నుండి నేటీ వరకు నేను ఎమ్మెల్సీగా ఉన్నానన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని ప్రైవేట్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్,రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం నుండి సహాకారం ఉండాలని అని నా ఆలోచన ఆ విధంగా చట్ట సభల్లో మాట్లాడతానని అన్నారు.కరోనా టైంలో కూడా ప్రైవేట్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం కోసం మాట్లాడి ఇప్పించానన్నారు.సమష్టి ప్రయోజనం కోసం నేను ముందు ఉంటానన్నారు.



## ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

*వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే



వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల, నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సీపీ అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## భాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ

*నడికుడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :*

హనుమకొండ జిల్లా నడికూడా మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోర్నే శంకరరావు కుటుంబాన్ని మాజీ రాష్ట్ర



రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకన్న పరామర్శించారు. భాధిత కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయనతో పాటు అరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి శివాజీ, రాష్ట్ర నాయకుడు జండా రాజేష్, నడికుడ ఆరే సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్, ఉపాధ్యక్షుడు లోకటి శ్రీనివాస్, రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షుడు వాంకేరాజు, టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రాకేష్ మోకిడి రాజు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

*నడికుడ, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :*

హనుమకొండ జిల్లా నడికూడా మండల కేంద్రంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు ఏండిగ నాగేష్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు లోకటి నాగేష్ చేతుల మీదుగా పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరితో పాటు గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాలరావు గ్రామ కమిటీ మెంబర్స్ గ్రామ కమిటీ పెద్దలు గౌరవ అధ్యక్షులు కుడ్ల రవి గారు ఉపాధ్యక్షులు లోకటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కుడ్ల యుగేందర్ మరియు వ్నాకే రాజయ్య కుడ్ల సంజీవరావు ఇరువాలా కృష్ణకాంత్ చల్లన్న గారి దిలీప్ జి వంకే రాజు



మోగిడి రాజు కు డ్ల రాము కుడ్ల అర్జున్ తదితరులు పాల్గొని చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి

*వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త*

ద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల య్యాబె వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి హనుమకొండ పోలీస్ స్టేషన్ లో వివరాలను వెల్లడించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి అనారోగ్య సమస్యలు ఎదురౌవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం ప్రారంభించారు. తీసుకున్న అప్పు రోజురోజుకు పెరిగి పోతున్న నేపథ్యంలో తిరిగి ఆపు చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళు ఎక్కువ కావడంతో ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుందే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ప్రస్తుత ఫిబ్రవరి మాసంలో హనుమకొండ బస్టాండ్‌లో మూడు చోరీలకు పాల్పడి బంగారు అభరణాలు చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు. ఈ చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. బుధవారం ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుకొండలోని ఎ్కదెనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్‌ను తనీఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. ఈ నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్, వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసిపి దేవేందర్ రెడ్డి అభినందించారు.







## స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### హనుమకొండ పరిధిలో స్మార్ట్ రోడ్ల పరిశీలన....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా జిడబ్ల్యూ సి



పరిధిలోస్మార్ట్ సిటీ పథకం క్రింద కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను కమిషనర్ బుధవారం స్వయంగా తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ ఫేజ్ 1 లో సిసి రోడ్ ను, వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనులు, 52 వ డివిజన్ రాజాజీ నగర్ కల్వర్టు పనులు, నయీం నగర్ లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, పద్మాక్షి టెంపుల్ రోడ్డు యందు సిసి రోడ్డు డ్రైన్ పనులను కమిషనర్ కొలతల ద్వారా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, డి ఈ లు రవి కిరణ్, అజ్మీరా శ్రీకాంత్ , స్మార్ట్ సిటీ పిఎంసి భాస్కర్ రెడ్డి ,శ్రీనివాసరాజు పాల్గొన్నారు

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల అసైన్మెంట్ ను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గోపాలరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వల్ల రోగి భద్రత, మెరుగైన వైద్య సేవలతో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యొక్క సదుపాయాలు, మౌలిక వసతులు మెరుగుపడుతాయని, దాని ద్వారా ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసైన్మెంట్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సమన్వయంతో పని చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.విపిన్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.శ్రీకాంత్, డిపివో చిరంజీవి, జిల్లా నాణ్యత మేనేజర్ శరత్, లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ డా. సంఘమిత్ర, డా.చందన, పిహెచ్ఎన్ శోభ, సూపర్వైజర్ పుష్ప కుమారి, ఆరోగ్య కార్యకర్త ఫాతిమా, ఫార్మసిస్ట్ స్వర్ణలత, వెంకట్ రెడ్డి, హరి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థులు జీవితంలో ఉన్నతలక్ష్యాలను చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఐఏఎస్.. అంటే నిత్యం బిజీ, పని ఒత్తిడి జిల్లా పాలనలో క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సరదాగా విద్యార్థులతో మమేకమై తానూ ఓ విద్యార్థి లా మారి వారి బాగోగులు, విద్యాబుద్ధులు, తీసుకునే ఆహారం గురించి ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. ఓ గురువు లాగా



వారి విద్యా సామర్థ్యాలను పరీక్షిస్తూ.. బోధనా పాఠాలే కాకుండా జీవిత పాఠాలను, ఉన్నత విలువలను కూడా తెలియజేస్తూ వారిని మరింతగా ప్రోత్సహిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ సంభాషలాడుతూ రాత్రి బసచేసి నిద్రించారు. బుధవారం జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్



మండలంలోని మహాత్మా జ్యోతిభాఫూలే బాలుర పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించగా, ముందుగా ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించగా, విద్యార్థులు మార్చ్‌పాస్ట్ తో కలెక్టర్‌ను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంట సరుకుల నిల్వగదిని, వంటగదిని తనిఖీ చేసి, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను నిశితంగా పరిశీలించి, పలు వివరాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం విషయమై మధ్యాహ్నం ఏం పెట్టారు... మాంసాహారం ఏరోజుల్లో పెడుతున్నారు.. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాలను ఇంటర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యార్థుల జీవిత లక్ష్యాలు, ఏం సాధించాలనుకుంటున్నారని వారి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాచేస్తే కఠినచర్యలు తప్పవు

*జనగామ/రఘునాథపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

ఇసుకను ఎవరైనా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని యశ్వంతాపూర్ వాగును డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఇసుక, వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకు వాగుల్లోకి వెళ్ళేదారుల్లో ట్రెంచ్‌లు తవ్వి ట్రాక్టర్లు వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. అనంతరం రఘునాథపల్లి మండలంలోని కోమల్ల టోల్‌గేట్ పరిధిలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి కట్టుదిట్టమైన నిఘాతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రికా ర్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మహ్మద్ మోసిన్, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# వసతిగృహాలను పరిశీలించిన ప్రత్యేకాధికారి

*నర్మెట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని వసతిగృహాలను ప్రత్యేకాధికారి, మిషన్‌భగీరథ



ఈఈ శ్రీకాంత్ బుధవారం సాయంత్రం ఆకస్మికంతా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతిగృహ పరిసరాలను, గదులను పరిశీలించడంతోపాటు విద్యార్థులనుంచి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కందగట్ల శ్రీధర్, ఇన్‌చార్జి వార్డెన్ మోహినుద్దీన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల నిర్వహణపై వినతి

*తరిగొప్పుల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

పంచాయతీల నిర్వహణకు టీఎస్ బీపీఏ ఎస్ఎస్ ఖాతా ద్వారా డబ్బులు విడుదల చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ తరిగొప్పుల మండలంలోని కార్యదర్శులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు



బుధవారం ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ మాలతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపారిశుద్ధ్య నిర్వహణకై సొంత డబ్బులతో గ్రామపంచాయతీలను నిర్వహిస్తున్నామని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాక గ్రామాల పారిశుధ్య నిర్వహణ కొరకై అప్పులు చేయాల్సి వస్తుందని, ట్రెజరీ నుండి విడిపించుకోలేని పరిస్థితుల్లో, గత పాలకవర్గ కాలం ముగిసిన ఆగస్టు నుంచి పెండింగ్ బిల్లులు అన్ని విడుదల చేస్తూ, టీఎస్ బిపాస్ ద్వారా డబ్బులు డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య రాజేందర్, భూక్య లింగం, ఆమనగంటి మహేందర్, భాగ్యలక్ష్మి, కంకటి రవీందర్, మమత, మాధవి, సొంటెక్క రాజు, శ్రీకాంత్, రాజు, హరితరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

హైందవజాతి రక్షణయే ధ్యేయంగా, విధార్మియుల గుండెల్లో నిద్రించిన దీరుడు, ధర్మ రక్షణ ధ్యానంగా, హిందుత్వమే ప్రాణంగా, స్వాభిమానమే ఆయుధంగా, జాతి పౌరుషాన్ని చాటిన శత్రు భయంకరుడు, గుణంలో, వీరత్వంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన హిందూ హృదయ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో యువత ఆధ్వర్యంలో బుధవారం శివాజీ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన ధీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగోటి సతీష్, తీగల వినేష్, సుంకరి అనిల్, దండబోయిన వేణు, జాగీరు రాజు, ఏదునూరి వేణు, గునిగంటి వెంకటేష్, మహేందర్, సాంబరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

*జనగామ టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో 17వరోజు బుధవారం స్పెల్ 4ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 27మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా బుధవారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 49మంది విద్యార్థులకు గాను 28మంది విద్యార్థులు గైర్హజరు కాగా, 21మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 11మంది విద్యార్థులకు గాను 5మంది విద్యార్థులు గైరాజరు కాగా, 6మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్‌లలో కలిపి 60మంది విద్యార్థులకు గాను 33మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 27మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు.

## విద్యార్థుల రోజువారి మెనూ పక్కాగా అమలుచేయాలి

### - అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*చిల్పూర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

విద్యార్థులకు అందించే ఆహారంపట్ల రోజూవారి మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లాలోని చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామపంచాయతీలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మాట్లాడారు. ఎలా చదువుతున్నారు.. అల్పాహారం,



మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే ప్రతిరోజూ సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అదే విధంగా మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రైతుభరోసా పథకంకింద యోగ్యంకాని వ్యవసాయ భూములను జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సరైన విధంగా గుర్తించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టం వెంట తహసీల్దార్ సరస్వతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

*నర్మెట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నర్మెట మండలంలో బుధవారం బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రంగుమురళి, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజునాయక్ మాట్లాడుతూ గేరిల్లా యుద్ధ యోధుడు, హిందూ సామ్రాట్ సనాతన ధర్మ పరిరక్షకుడు మట్టిలో కలిసిపోయే శరీరం కన్నా మాతృదేశం గొప్పదని చాటిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో మండలశాఖ ఉపాధ్యక్షుడు రాజు కార్యదర్శి మెతుకు సిద్ధులు ధర్మజాగరణ అధ్యక్షుడు గోవర్ధన్ నారాయణరెడ్డి సుధాకర్ శ్రీను కల్లూరి రాజు, చలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసేలా కేంద్ర బడ్జెట్

## -సీపీఐ జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని,ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసిస్తూ బుధవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే తప్ప,దేశ సమ్మిళిత వృద్ధిని ఏ మాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు.ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి,ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు.దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్,దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమన్నారు.పది సంవత్సరాల నుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం,2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,2025 ఢిల్లీ బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారన్నారు.2026 యూపీ బడ్జెట్,2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు.బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు.తెలంగాణతో తమకు సంబంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, బుర్రి ఆంజనేయులు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, కార్తీక్, అనిల్ నాయకులు పాల్గొన్నారు.

-మాదన్నపేటలో...

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలకు తీవ్రంగా నిరాశపరిచిందని నిరసిస్తూ బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల పిలుపులో భాగంగా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి, కౌట్టె సదానందం మాట్లాడుతూ బిజెపి అనుకూల రాష్ట్రాలకు వేలాది కోట్ల రూపాయాలు కేటాయించి తెలంగాణకకు మొండి చేయి చూపిన బిజెపి ప్రభుత్వం వ్యవసాయ,కార్మిక,ఉద్యోగ రంగాలను విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి అన్ని ప్రాంతాలకు సమ న్యాయం చేకూరేలా తిరిగి రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, కొత్తకొండ నరసయ్య, గుర్రం రవి, కొప్పుల సమ్మక్క, వైనాల పద్మ, వక్కల రాజమౌళి, దండు సమ్మయ్య, కందికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

## -నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈ నెల 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్‌లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదాములు తెలియజేస్తున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్‌లో పని చేసిన వారేనని శిక్షణ శిబరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివేరి జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాళీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్ యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులు తీసుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ 395వ జయంతి ఉత్సవాలు

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నర్సంపేట కేంద్రంలో విశ్వహిందూ పరిషత్-బజరంగ్దల్,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఛత్రపతి శివాజీ యువదల్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాట్ శివాజీ మహారాజ్ 395 జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.శివాజీ నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేసి,ఘనంగా పుష్పాలతో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల రవి మరియు నర్సంపేట ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ మాట్లాడుతూ ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచిన నిజమైన మహనీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ తన తల్లి,తన గురువు నడిపిన బాటలో భరతమాత కోసం హైందవ ధర్మ రక్షణ కోసం చివరి కంట పోరాడిన హిందూ ధర్మస్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని చెప్పారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రని తెలియజేసి ప్రతి ఒక్కరిని శివాజీ మహారాజ్‌లా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బౌద్దిన్ ప్రముఖ్ భాషబోయిన వెంకటేష్, నర్సంపేట వేల్పుల శ్రీధర్, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, భజరంగ్ దళ్ చరణ్ ప్రేమ్, శివ గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్, రాకేష్, ఛత్రపతి శివాజీ యువ దళ్ కార్యకర్తలు దుర్గ, సాయి, ప్రవీణ్, జీవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

ఛత్రపతి శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆరెకుల సంఘం అధ్యక్షులు అల్లాటి ప్రభు అన్నారు.మండలంలోని చావలబండ గ్రామంలో బుధవారం మహారాజా శ్రీ ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ దేశం కోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సంఘానికి ఒక రాజులా వ్యవహరించేవారన్నారు.శత్రువు తల్లి కూడా తన తల్లిలాగా భావించే గొప్ప వ్యక్తి అన్నారు.దేశం కోసం నిరంతరం పోరాటాలు చేసేవారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రఘుశాల కర్నాకర్, ప్రధాన కార్యదర్శి ఇటుకాల దేవేందర్, రాంపీసా రాజేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షులు రాంపీసా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆరో వార్షికోత్సవం

## -ఆలయదాత బొద్దుల దివాకర్ త్రివేణి

నర్సంపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి ఆరో వార్షికోత్సవ మహా వేడుక మహా అన్నదానం వైభవంగా జరిగింది.శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆరో వార్షికోత్సవ మహా



వేడుకలు దేవాలయ దాత బొద్దుల దివాకర్ తండ్రి బొద్దుల శేషయ్య జ్ఞాపకార్థకం నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి మూలవిరాట్టు,పంచలోహ విగ్రహానికి అర్చకులు బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత్ వర్మ అవధాని సతీష్ తివారీ ఫ్రాన్స్ శివ అంకిత్‌ల పూజా విధానంలో పాలు పెరుగు తేనె చక్కెర పంచామృతాలు పసుపు కుంకుమ చందనంలచే బొద్దుల దివాకర్ కుటుంబ సమేతంగా అభిషేకాలుచేయగా నూతన పట్టు వస్త్రాలు తమలపాకు,ఆకు గజమాలతో అలంకరణ చేయగా మంగళహారతులతో శ్రీరామదూత స్వాగతం పలుకుతూ మధుర గానాలతో ఆలయం భక్తులు కరచాల ధ్వనులతో ఆంజనేయస్వామి భక్తి పరవశం చెందగా స్వామికి నైవేద్యం సమర్పించగా భక్తులకి మహా అన్నదానం నిర్వహించగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా ఆలయ దాత కుటుంబాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయదాత బొద్దుల ఉదయమ్మ దివాకర్ త్రివేణి నాగరాజు సామ్యశ్రీ, అద్విత్ శేషాద్రి, ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా రజిని, సైఫా సురేష్, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరం ఈశ్వరయ్య, మాదారపు చంద్రశేఖరం తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం కేంద్రంలో శంకర కంటి హాస్పిటల్ ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య విబిరం నిర్వహించారు.స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 126 మంది కంటి సమస్య ఉన్న వాళ్ళు హాజరు అయ్యారు.కాగా డాక్టర్ బాలరాజు, స్వప్న, శైలజ, సుమిన్‌లు వారికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అలాగే కంటి చూపు సమస్య ఉన్న వాళ్ళు 62 మంది కంటి ఆపరేషన్‌కి గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు.వీరిని హాస్పటల్ యాజమాన్యం హైదరాబాద్‌లోని శంకర హాస్పటల్‌కి బస్‌లో తీసుకొని వెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ సరోజ, స్థానిక పంచాయితీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ రామ్మూర్తి, నర్సంపేట కో ఆర్డినేటర్ పాలడుగుల శివ, నెక్కొండ కో ఆర్డినేటర్ కొమ్ములు, ప్రగతి సేవా సమితి రీజినల్ కో ఆర్డినేటర్ చేదుపాక వెంకన్న, ఫైనాన్స్ మేనేజర్ బరిగెలా రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్.

చిట్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

మండలం లోని చల్లగరిగే గ్రామానికి చెందిన పొలంపల్లి బిక్షతిపతి సతీమణి పోలంపల్లి నీలమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు . అనంతరం రూ 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సాగర సంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమోళి , చల్లగరిగే హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ కనుకుల ప్రభాకర్ , సాగర సంగం జిల్లా కోశాధికారి పొలంపల్లి సుధాకర్ సాగర సంగం గ్రామ అధ్యక్షులు పొలంపల్లి అనిల్, కాటిపెల్లి సదానందం, కొల్లూరి రాకేష్, పొలంపల్లి రాజు, పొలంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రికలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, నాయకులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పబ్బతి రాంప్రసాద్, గోరుకంటి బాలచందర్, కొలను దేవేందర్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, కొంతం భాస్కర్ గౌడ్, సోం రమేష్, సోమారం చంద్రయ్య, మద్దూరి జంగయ్య, గూదే శ్రీశైలం, సోమారం శంకర్, కొమిరె శ్రీకాంత్, అంబెపు శివుడు, బాలరాజు, బెజవాడ సతీష్, వడకాల శివ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు



మోత్కూర్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామంలో శివాజీ యూత్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చత్రపతి శివాజీ పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు హిందూ హృదయ సామ్రాట్ ధర్మ పరిరక్షణలో వీర విరాట్ 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన యోధుడు ఛత్రపతి శివాజీ అని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జా సోమా నరసయ్య అన్నారు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ జిల్లా అధికారి ప్రతినిధి గౌరు శ్రీనివాసు పోచం సోమయ్య గుంటి సతీష్ శివాజీ విగ్రహ ప్రతిష్ట ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంభోజు మహేందర్ బిర్లాపాటి గోవర్ధన్ రెడ్డి కోమటి మచ్చగిరి జంగ శ్రీను చెడే చంద్రయ్య కూరెళ్ళ కుమారస్వామి బయని గిరి చేతరాశి వెంకన్న కనుక రాజు మోరిగాల వెంకన్న సొల్లేటి నరేష్ చేతరాశి వెంకన్న జిట్ట నరేష్ కోమటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు



## నేడు విద్యుత్ సరఫరా బంద్

మోత్కూర్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మరియు కొండగడప ఆరెగూడెం గ్రామాలలో గురువారం విద్యుత్ సరఫరా ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని మోత్కూర్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు మోత్కూర్ సబ్ స్టేషన్ లో మరమతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు

## ప్రధానమంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ కె జగదీష్ కుమార్ డిజిటల్ లావాదేవీలపై, బీమా పథకాలపై, ఆర్థిక రక్షణ ఉపయోగాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పుడే కొత్తవారికి ఇచ్చే ఇచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డిజిటల్ లావాదేవీలు చేయడంతోపాటు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, నిరూప, కిరణ్మయి, మహేష్, రత్నమాల, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పై ఆరోపణ చేస్తూ.

### మృతుడి బంధువులు జాతీయ రహదారిపై ధర్నా..

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 19,

_యశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హత్యకు గురైన నాగవల్లి రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు రాత్రి అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై న్యాయం చేయాలని నిందితులను శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పై ఆరోపణలు చేస్తూ జాతీయ రహదారిపై రాజలింగమూర్తి కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



## కళ్యాణ మహోత్సవ పత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



మండలంలోని నిదానపల్లి గ్రామంలో వెలసి ఉన్న చిన్న శ్రీశైలం, శ్రీ స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వారి క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సత్యనారాయణ శాస్త్రి ఉత్సవ కమిటీ చైర్మన్ సల్లా భిక్షం యాదవ్ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి తాజా మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండా బుచిబాబు వర్కాల మొగులయ్య కొండగట్టు శేఖర్ దయ్యాల బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగను సన్మానించిన నాయకులు

రామన్నపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం స్థానిక నేతలు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా స్వామి మండల అధ్యక్షుడు వీర్లపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు వారి వెంట మాజీ ఎంపీపీ కక్కిరిని ఎల్లమ్మ విజయ్ ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు కక్కిరేణి పాపయ్య మారయ్య నకిరేకంటి రవి కక్కిరేణి రవి బందెల నరసింహ చిన్న సైదులు నల్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బీబీనగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:



మండలం, రహీంఖాన్ గూడ , అన్నవరం గ్రామంలో నూతన శివాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి గుడి నిర్మాణానకి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో తూపల్లి రవి కుమార్ రెడ్డి, మంచాల రవి కుమార్, తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, నోముల రామ్ రెడ్డి, మక్తల శ్రీశైలం గౌడ్ , రావుల నవీన్ కుమార్, కాసుల రఘు గౌడ్ , మంచాల కుమార్, మంచాల నరహరి, పంజాల బాలరాజ్, పంజాల భుజంగా రావు, కాటమయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# తాటికల్లులో ఔషధాలు ఫుల్

-క్యాన్సర్‌కు చెక్ పెట్టొచంటున్న నిపుణులు

-బెల్టు షాపులను మూసి మమ్ములను ఆదుకోవాలి

-కల్లుగీత కార్మికుడు యరసంగి ప్రవీణ్‌గౌడ్

బయ్యారం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: తాటికల్లు, ఈత కల్లు సేవించడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందని గీత కార్మికులతో పాటు రైతులు, కల్లు ప్రియులు అంటున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు గిరాకి బాగుందని నాణ్యమైన కల్లును కల్లు ప్రియులకు అందిస్తున్నామని గీత కార్మికుడు ప్రవీణ్‌గౌడ్ అన్నారు. చాలా వరకు తాటి, ఈత కల్లు తాగడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కల్లు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందన్నారు. కల్లు కాకుండా వైన్‌షాపుల్లో దొరికే మందును సేవించడం ద్వారా అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. తాటిచెట్టు ద్వారా ప్రకృతి ప్రసాదించే కల్లు త్రాగడం ద్వారా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివి కూడా ఉద్యోగ అవకాశాలు రాక కులవృత్తినే నమ్ముకొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కల్లును చెట్టు నుండి తీసేందుకు కష్టపడు తున్నామన్నారు. ఎంతోమందికి తాటికల్లు కంటే ప్రాణమని గ్రామీణ ప్రాంతంల్లోనే నాణ్యమైన తాటికల్లు అధికంగా దొరుకుతుందని నగరాల్లో కల్లు దొరుకకడం చాలా కష్టం నాణ్యమైన కల్లు కావాలనుకునేవారు నగరవాసులు చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లి కల్లు త్రాగి వస్తుంటారు. తాటికల్లును ఔషధంగా తీసుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. దీన్ని హెల్త్ టానిక్‌గా చెప్పుకుంటారని, ఎన్నో పరిశోధనలు కూడా తాటికల్లు ఆరోగ్యానికి మేలు అని చెప్పాయని అన్నారు. కల్లులో ముఖ్యంగా పొద్దాటి కల్లుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ఈ కల్లు నవంబర్, డిసెంబర్ నెలలో ప్రారంభమై మే, జూన్ నెలాకరు వరకు పారుతుందన్నారు. ప్రభుత్వం కూడా గీత కార్మికులను ఆదుకొని అండగా ఉండాలని బెల్టుషాపులను తగ్గిస్తే వారికి గిరాకి పెరుగుతుందని కల్తీ మద్యం ద్వారా అనేకమంది ప్రజలు చనిపోతున్నారని తాటికల్లు వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని గౌడ్‌లు అంటున్నారు. ప్రభుత్వం అన్ని విధాల సహకరించి గౌడవృత్తిని కాపాడాలని గౌడకులస్థులు కోరుతున్నారు.



## సాయిపూజిత చిట్‌ఫండ్ అంటే అంతా మోసమే

-బాధితురాలు మరియమ్మ



బయ్యారం,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: సాయి పూజిత చిట్‌ఫండ్ సంస్థ ప్రజలను మోసం చేస్తూ పబ్బంగడుపుతున్నారని చిట్‌ఫండ్‌తో మోసపోయామని తక్షణమే చిట్‌ఫండ్‌ను సీజ్‌చేయాలని బాధితురాలు మరియమ్మ వాపోయారు. బయ్యారం మండలానికి చెందిన మరియమ్మ సంబంధిత చిట్‌ఫండ్‌లో డబ్బులు కట్టగా చిట్టి పూర్తి అయిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వకపోవడంతో 2023 ఏప్రిల్ మాసంలో నాటి ఎస్సై రమాదేవికి బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా చిట్టి యజమాని నానా కొర్రిలు పెట్టడంతో పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగాల్సి వచ్చిందన్నారు. 2023లో మా మామ సాయిపూజిత చిట్‌ఫండ్‌లో రూ.2లక్షల చిట్టి వేయగా దానిలో 60వేలు కట్టి చిట్టి పాడిన తర్వాత డబ్బులు ఇవ్వకపోవడంతో బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని ఎస్సై డబ్బుల పంచాయతీ బయట చేసుకోవాలని లేనియెడల చిట్టి మేనేజర్ రేపాల నరేష్‌పై కేసు పెట్టడం జరుగుతుందని చెప్పడంతో నరేష్ అసలు డబ్బులలో రూ.40వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నాడని దీంతో తాము రూ.20వేలు నష్టపోయామని వాపోయారు. ఈ చిట్‌ఫండ్‌లో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కూలీనాలి చేసుకునే వారు కూడా చిట్టీలు కట్టి మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్‌శాఖ దృష్టిసారించి ప్రైవేట్ చిట్‌ఫండ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త: హిందూ హృదయ్ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మోత్సవాలు కల్లూరు రోడ్ లోని దుర్గామాత దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నేటి యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన సిఐ


మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని రాజీవ్‌గాంధీ సెంటర్‌లో ఊరుగొండ గణేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్‌ను బుధవారం సిఐ రాజ్‌కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మరిల్లు రెస్టారెంట్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందజేయాలని, సరసమైన ధరలకు విక్రయిస్తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. యువత ఉద్యోగ అవకాశాల కోసం సమయం వృధా చేయకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ శ్రీనివాస్, కారంపూడి లింగన్న, భద్రాచలం, స్టాలిన్, ప్రశాంత్, సర్దార్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గడ్డివాములు దగ్ధం

మరిపెడ,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు నాలుగు గడ్డివాములు దగ్దమైన సంఘటన మండలంలోని తండా ధర్మారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన గుగులోతు భగవాన్, గుగులోతు వసంత్‌లకు చెందిన గడ్డివాములను రోడ్డుప్రక్కనే వ్యవసాయ పొలంలో వాములుగా పేర్చారు. ఈ క్రమంలోనే గ్రామపంచాయతీ సిబ్బంది వీదులు ఊడ్చి చెత్తకు నిప్పు అంటించిన క్రమంలో కాలుకుంటూ పోయి గడ్డివాములు దగ్ధమైయ్యాయని ఆరోపించారు. గడ్డి విలువ సుమారు లక్ష ఉంటుందని మండల అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని తండావాసులు కోరుతున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఇచ్చిన హామీల అమలుకు కృషి

గార్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి సర్వోత్తమరెడ్డికి తమ ఓటు ద్వారా మొదటి ప్రాధాన్యతను కల్పించి గెలుపుకు కృషి చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని భారతీయ జనతాపార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డి గెలుపును ఆకాంక్షిస్తు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ప్రచారనిమిత్తం ఓటుకలిగిన ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బిజెపిపార్టీ అభ్యర్థి పులిసర్వోత్తమరెడ్డి మెనిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తారన్నారు. తమ ఓటుద్వారా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రచారంలో వారు కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ, సీనియర్ నాయకులు గుగులోత్ దేవా, వెంగళి బుచ్చిబాబు, గోన సాయికృష్ణ, గుగులోత్ గణేష్, ఎడ్ల రాజశేఖర్, రామారావు, గుగులోత్ రాంబాబు, తరాల నరేష్, తదితరులున్నారు.

## సిఎంఆర్ లక్ష్యాలను వేగంగా పూర్తిచేయాలి

-జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:



ఖరీఫ్ 2024-25కు సంబందించి సిఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి మిల్లర్లను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని శ్రీసాయి, జగదాంబ రైస్‌మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ రైస్ డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు. మిల్లలకు సంబందించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం సంబందిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబందిత సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

-బైక్ ర్యాలీ నిర్వహించిన గంగారం యూత్ సభ్యులు

కాటారం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: కాటారం మండలంలోని గంగారం గ్రామంలో గంగారం యూత్ ఆధ్వర్యంలోఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని గంగారం నుండి గంగారం ఎక్స్‌రోడ్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లెల్ల ఓదేలు, నీలాల వరుణ్, లావుడ్య వినోద్, శివాజీ, సురేష్, సంతు, రాజ్ కుమార్, గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్లాస్టిక్"తో పొంచి ఉన్న ప్రమాదం

-ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

-పల్లెలు,పట్టణాలతో పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం

-ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రభుత్వ చర్యలేవి

-ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

-ప్లాస్టిక్ వాడకంపై అధికారుల చర్యలేవంటున్న ప్రజలు

నెల్లికుదురు,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త






ప్రకృతిలో సమాజ సిద్ధంగా లభించే పదార్థాలు కాకుండా కృత్రిమంగా తయారుచేసే అణుపుంజాలతో తయారయ్యేవాటినే పాలిమర్సు అ ంటారు.ప్లాస్టిక్ తయారీలో మాములుగా వాడే మూలపదార్థం ముడి చమురు(క్రుడ్ అయిల్).ప్లాస్టిక్ తయారికి కావల్సిన ముడి పదార్థాలు పొందటానికి ముడిచమురును సూమారు 4వందల డిగ్రీ సెల్సియస్ వద్ద వేడి చేస్తారు.ఇందులో లభించే నాప్తా అనే పదార్థాన్ని తిరిగి 8వందల డిగ్రీ సెల్సియస్ వరకు వేడిచేసి,వెంటనే 2వందల డిగ్రీ సెల్సియస్ వరకు చల్లార్చుతారు.ఇలా చేసినప్పుడు వచ్చే మోనోమర్సు అనే చిన్నచిన్న అణువులు ఒకదానితో ఒకటి కలిసి శక్తివంతమైన,పొడవైన పాలిమర్ అనే గొలుసులు ఏర్పాడతాయి.ఈ పాలిమర్లకు వివిద రసాయనాలు కలుపడం వలన వేర్వేరు ధర్మాలు కలిగిన కృతిక్రమపద్దార్థం అంటే "ప్లాస్టిక్ పదార్థాలు" తయారౌతాయి.ఇలా ప్లాస్టిక్‌తో తయారుచేసిన క్యారీ బ్యాగులతో సహా,నిత్యం గృహ అవసరాలకోసం వినియోగిస్తున్న సంచులన్నీ భూమిలో కరిగిపొవడానికి ఎన్నో సంవత్స రాలు పడ్తుంది.ప్లాస్టిక్ స్వత హాగా విషపూరితం కాదు,కానీ ప్లాస్టిక్‌ను ఉపయో గించి తయారుచేసే వివిద రంగులతో ఆకర్షనీయంగా తళతళలాడే వివిద రకాల ప్లాస్టిక్ సంచులను (కాడ్మియం,సీసం) వంటి విష పూరిత దాతువులతో తయారు చేయడంతో ఇవి హనిక రంగా మారుతు న్నాయి. ఇవన్నీ కూడ అయా సంచులలో సమ్మేళమైన ధాతువులు వాటిల్లో మనం వివిద రకాల ఆహారపదార్థంల తోపాటు పలువాటిల్లో ఉపయోగిస్తుండటంతో ధాతువులన్నీ శరీరంలోకి చేరి వివిద రకాల ఆరోగ్య సమస్యలను తెచ్చిపెటె ్ట ప్రమాధం ఉందని శాస్త్రవేత్తలు చేప్తున్నారు.

ప్రస్తుతం ప్లాస్టిక్ పర్యావరణానికి పెద్ద సమస్యగా మారింది.ప్లాస్టిక్ వాడకంలేని పర్యవరణాన్ని ప్రపంచం కోరుకుంటు ఒది.ప్రతి రోజు ప్రతి చిన్న వస్తువును కొనుగోలు చేసినా,క్యారి బ్యాగ్ రూపంలో వాడకం పెరిగిపొతుండటంతో,తెలియకుండాను ప్రమాధాన్ని మనకుమనమే వెంటతెచ్చుకుంటున్నా సంగతిలా ఉంది.

ప్లాస్టిక్ సంచులను సరిగ్గా పారవేయకపోతే ఇవన్నీ పల్లెలు,పట్టణాలు అనే తేడా లేకుండా డ్రైనేజీ వ్యవస్థలోకి చేరి నీటికి అడ్డుపడటంతో అపరిశుభ్రమైన వాతావరణాన్ని కలుగచేస్తు నీటి ద్వార వచ్చే వ్యాదులకు నాందిపలు కుతున్నాయి.ఇదే విదంగా ప్లాస్టిక్ డ్రైనేజీలోనే కాకుండా భూమిలో చేరి ఇంకిపోకపోవడంతో విషదాతువులన్నీ అయా ప్రదేశాలో ్లని భూమితో పాటు నీటిలో చేరి విషతుల్యం చేస్తు సకల జీవుల ఆరోగ్యాల మీద ప్రభావం చూపుతున్నాయి.

**ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రభుత్వ చర్యలేవి...?**

ప్లాస్టిక్‌పై ప్రభుత్వం ప్రజలను చైతన్య వంతం చేయాలి ః నేటి సమాజంలో ప్లాసిక్‌పై అవగాహణ లేకుండా అనేకమంది ప్రజలున్నారనేది నిజం,వీరందరికి ప్లాపిక్ వాడితే నష్టాలు ఉన్నాయని తెలియదు.అలాంటప్పుడు ప్రభుత్వం ప్రత్యేకంగా కళాజాత బృందాలతో ప్లాసిక్‌వాడకం వలన వచ్చే నష్టాలను ప్రజలకు అర్ధమయ్యే రీతిలో చైతన్య వంతులను చేయాలి.అదే విదంగా ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార లేదా క్లాత్‌తో తయారు చేయించిన సంచులనే వినియోగించాలనే ఆజ్ఞను జారీ చేయాలి. వాతరవణ సమతుల్యత కోసం ఆడవులను పెంచెందుకుగాను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి ముందుచూపుతో చేపట్టిన హరితహార కార్యక్రమంలో ప్రతిఒక్కరు మొక్కలను నాటుదాం.హరితహారంలో పాలుపంచుకుందాం,ప్లాస్టిక్ తరిమేద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రజలను ప్రభుత్వమే కాకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి, ఊరువాడల హరితహారంతో ఆకుపచ్చని, స్వచ్ఛభారత్‌కై స్వచ ్ఛంధంగా ఉద్యమించాలి.

**హోటల్లలో ప్లాస్లిక్ వాడకంపై అధికారులు చర్యలేవి..!**

వ్యాపార,వాణిజ్య షాపుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని విరివిగా కొనసాగిస్తున్నారు.హోటల్లలో టీ,కాఫీని ప్లాస్టిక్ కప్పుల్లో పోసి ఇవ్వడంతో వాటి వలన ప్రమాధం పొంచి ఉన్నప్పటికి హోటల్‌లలో వినియోగిస్తున్న నిర్వాకులపై చర్యలేవని,అసలు హోటల్లల్లో సుచిశుభ్రత గురించి ఏనాడైన సంబంధిత అధికారులు పరిశీలించారా..? పర్యవేక్షణ చేస్తున్నారా..! అనేది ప్రశ్నగానే మిగిలుతుంది తప్ప పట్టించుకునే అధికారులేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్లలో, వ్యాపార,వాణిజ్య షాపుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని కొనసాగిస్తున్న వారిని గుర్తించి చట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఈపాస్ విధానంతొనే పర్టీలైజర్ విక్రయించాలి

**-ఎడిఎ**

నెల్లికుదురు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

పర్టీలైజర్ షాపుల నిర్వాహకులు ఈపాస్ మిషన్ విధానంతొనే మాత్రమే



పర్టీలైజర్ విక్రయించాలని మహబాద్ డివిజనల్ వ్యవసాయ సంచాలకులు (ఎడిఎ) శ్రీనివాస్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని పలు ఫర్టీలైజర్ షాపులను స్దానిక మండల వ్యవసాయ అధికారి యాస్మీన్‌తొ కలిసి పరిశీలించి,తనిఖీ నిర్వహించారు.తనిఖీలో బాగంగా గోదాంలో పర్టీలైజర్ నిల్వలను స్టాక్ రిజిస్టర్‌తో సరిచూశారు.ఎరువులను ఎంఆర్‌పి ధరలకు మాత్రమే రైతులకు విక్రయించాలని,తప్పనిసరిగ్గా బిల్లులను రైతులకు ఇవ్వాలని,ఏలాంటి అవకతవుకలకు పాల్పడినా సంబంధిత దుఖానాల లైసెన్సులు రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ రాజు,ఫర్టీలైజర్ షాపుల నిర్వాహకులు వేముల బాబ్జిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

**- సిపిఎం**

నెల్లికుదురు,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశపట్టిన బడ్జెట్‌ను పేదల వర్తించే విదంగా సవరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్ చేశారు.బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు పేదల కొరకు కాకుండా కార్పోరేట్ వ్యవస్దకు అనుగుణంగా ఉందన్నారు.కేంద్రం ప్రకటించిన 2025..26 బడ్జెట్ కార్మిక,కర్షక ఇలా సబ్బండ వర్గాల ప్రజలకు,దళిత,గిరిజన,బిసి మైనార్టీ వర్గాల ప్రజలకు ఏమాత్రం ప్రాదాన్యత కేటాయించక పోవడం దారుణమన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే పేదల కడుపులు కొట్టి భూస్వాములకు మద్దతు ఇచ్చినట్లు ఉందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,బొల్లం ఎల్లయ్య,కొట్టం వెంకన్న,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## యూరియా దొరుకక రైతుల ఇబ్బందులు

నర్సింహులపేట,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అగ్రోస్,సహకార సంఘం షాపుల్లో యూరియా దొరుకక మండల రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘానికి 4వందల సంచుల యూరియా రాగ,యూరియా కోసం రైతులు బారులు తీరారు.రైతులు బారులు తీరినప్పటికీ ఒక్కక్కరికి ఐదేసి సంచులివ్వడంతో గంటలోనే యూరియా కొరత ఎర్పడటంతో రైతులు నిరాశ చెందారు.రబి సీజన్లో రైతులు ఎక్కువగా వరి,మొక్కజొన్న అధికంగా సాగుచేయడంతో యూరియాకు డిమాండ్ పెరిగింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు తగినంతగా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## నీటి ఎద్దడికి ముందస్తు చర్యలు

నర్సింహులపేట,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో,శివారు తండాల్లో ప్రజలకు ఏలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే నీటి సమస్యను గుర్తించి పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ కిన్నెర యాకయ్య సిబ్బందికి సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని మిషన్ బగీరథ అధికారులతో కలిసి పాతబావులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...తాగు నీటి సమస్య తలెత్తకుండా సిబ్బంది ఎప్పుడికప్పుడు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లో బ్లీచింగ్ వేసి శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బగీరథ ఏఈ రాకేష్,కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో....**

ఇనుగుర్తి ః తాగునీటి ఎద్దడిపై స్దానిక మండల ప్రజాపరిషత్ కార్యలయంలో జడ్పి సిఈఓ పురుషోత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...రాబోవు వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని,100% ఇంటిపన్నులు వసులు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరిప్రసాద్,వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## టిఐ ఆధ్వర్యంలో హెచ్‌ఐవి పరీక్షలు

దంతాలపల్లి,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్,స్వచ్ఛంధ సంస్థ తొర్రూరు టిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్సు నియంత్రణ మండలి సహకారంతో మొబైల్ వ్యాన్ ద్వార ఎచ్‌ఐవి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు సంస్థ ప్రాజెక్టు మెనెజర్ శాంతరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎయిడ్సుపై ప్రజలకు ఉన్న అపొహాలను తొలగించేందుకు అనేక రకాలుగా అవగాహణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఎయిడ్సు పై సందేహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1097కు చేయొచ్చన్నారు.ఈ వ్యాన్ పరీక్షల్లో 58మందికి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమారస్వామి,నాగేందర్‌బాబు,అధికారులు యాకేందర్,అవుట్ రిచ్‌వర్కర్లు బాలాజీ,పద్మ,సిబ్బంది సలేహా,అచ్చమ్మ,సంధ్య,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సారాలమ్మ తల్లి జాతర ప్రారంభం జగన్నాయకులగూడెంలో సందడి

*గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాయకులగూడెం ఆదివాసీ గ్రామంలో సారాలమ్మ తల్లి జాతర సందడి ప్రారంభమైంది, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ మాసంలో సారాలమ్మ తల్లి జాతర నిర్వహించడం గత అనేక సంవత్సరాలుగా ఇక్కడ ఆనవాయితిగా వస్తున్నది. ఈ జాతర గతంలో 2023 ఫిబ్రవరి మాసంలో నిర్వహించగా రెండేళ్ల తర్వాత ఈ సంవత్సరం



నిర్వహిసు_న్నారు. ఇందులో భాగంగా బుధవారం నుండి జాతర సందడి ప్రారంభించారు. తొలుత గ్రామంలో పొలి బంధన చేసారు. గ్రామ శివారులోని గుట్టలపై సారాలమ్మ తల్లి వెలిసి ఉందని గ్రామస్తులు చెపుతుండగా అక్కడి చెరువు సమీపంలో సారాలమ్మతల్లి గుడిని కూడా నిర్మించారు. పొలి బంధన తర్వాత గుట్టమీది నుండి సారాలమ్మ తల్లిని గుడిలోకి చేర్చారు. అదే రాత్రి కొత్తగూడ మండలంలోని పెగడపెల్లి నుండి పగిడిద్దరాజు కర్రలను సారాలమ్మతల్లి గుడికి తరలించారు. గ్రామానికి చెందిన పెనక వంశీయులు దేవతల పానుపులను గుడికి చేర్చారు. తుడుం మోతలు, వడ్డెలు, శివసత్తుల పూనకలతో జాతర సందడి ప్రారంభమైంది. కాగా గుట్ట నుండి వనం తరలించే ఘట్టం గురువారం నిర్వహించనున్నారు. జాతర ప్రారంభ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు పెనక నాగయ్య, తాటి శ్రీను, పెనక దేవేందర్, మూతి లక్ష్మయ్య, పెనక రాంమూర్తి, సోలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలగట్టులో తిరుగువారం జాతర

*గూడూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ గుడి ప్రాంగణంలో బుధవారం తిరుగువారం పండుగ నిర్వహించారు. ఈనెల 12 నుండి నాలుగు రోజుల పాటు మినీ జాతర కొనసాగిన విషయం తెలిసిందే.



వివిధ ప్రాంతాల నుండి పెద్దెత్తున తరలి వచ్చిన భక్తులు వనదేవతలకు మొక్కుకొని పసుపు కుంకుమలు, ఒడి బియ్యం, బంగారం సమరి ్పంచుకున్నారు. కాగా జాతర ముగిసిన తర్వాత ఆనవాయితీగా తిరుగువారం పండుగ కూడా నిర్వహిస్తారు. ఈమేరకు బుధవారం జాతర కమిటి, పూజారుల కమిటిల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద శుద్ధి చేసి భక్తి ప్రపత్తుల మధ్య తయారు చేసుకొని వచ్చిన బోనాలను తల్లులకు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ వేడుకలో కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, ప్రధాన పూజారి దారం సిద్దుతో పాటు పూజారులు, వడ్డెలు పాల్గొన్నారు.

## డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించండి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ దోపిడి దారులుగా, దొంగలుగా చిత్రీకరించి అక్రమంగా బందించి, దేశంసరిహద్దులు దాటిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గ పూరిత దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావులు కోరారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో అమెరికాలో భారతీయులపట్ల డోనాల్డ్ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను, భారతీయులకు అవమానం జరిగినా స్పందించకుండా నోరుమెదపని మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అమెరికా ప్రభుత్వానికి ఏమాత్రం నీతీ, నిజాయితీ ఉన్న ప్రపంచంలోని వివిధ దేశాలతో చేసుకున్న ఒప్పందాలను, వ్యాపార లావదేవీలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కావ్య, అనూష, బాలు, శ్రీజ, సాధన, భానుప్రియ, హర్షిత, చందన, అంజు, కుమార్, ఉమేష్, గణేష్, వంశీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కేయూ సమస్యలపై వీసీకి విద్యార్థిసంఘాల నాయకుల వినతి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విద్యార్థిసంఘాల నాయకులు ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ని కలిసి పలుసమస్యల గురించి వినతిపత్రాన్ని సమర్పించారు. ఇటీవలే నూతనంగా కాకతీయ యూనివర్సిటీకి ఓఎస్డీగా నియమించబడినటువంటి ప్రొఫెసర్ మల్లారెడ్డిని తక్షణమే తొలగించాలని, మల్లారెడ్డికి ఎలాంటి పరిపాలన పదవులు



ఇవ్వకూడదని, ఎస్‌డిఎల్‌సి లో కౌన్సిలర్లను వెంటనే నియమించాలని, పీహెచ్డీ పూర్తి చేసిన డాక్టరేట్స్ పిహెచ్డి చేస్తున్న పరిశోధకులను వెంటనే కౌన్సిలర్‌గా నియమించాలని, ఎస్‌డిఎల్‌సిలో తరగతులు బోధించడానికి పీహెచ్డీ పూర్తి చేసిన డాక్టరేట్లకు అదేవిధంగా పిహెచ్డి చేస్తున్న పరిశోధకులను నియమించి అవకాశం కల్పించాలన్నారు. ఎస్‌డిఎల్‌సి కి పూర్వ వైభవం తేవడానికి బలోపేతం చేయడానికి అడ్మిషన్లు పెంచడానికి ప్రతీజిల్లాలో ఎగ్జామినేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, పీహెచ్డీ డాక్టరేట్లకు అదేవిధంగా పిహెచ్డి చేస్తున్న పరిశోధకులను అబ్జర్వర్లుగా నియమించాలని, పరిశోధక విద్యార్థులకు స్క్రూటీని చేసుకోవడానికి అవకాశం కల్పించాలని, పార్ట్ టైం నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వెంటనే సానుకూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా నూతనంగా నియమించిన ఓఎస్‌డీ మల్లారెడ్డిని తక్షణమే తొలగించాలి, లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చి పరిపాలన భవనం ముందు టెంట్‌వేసి భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుమన్, డాక్టర్ మధు, రాజేందర్, డాక్టర్ రంజిత్, డాక్టర్ మోహన్‌రెడ్డి, సోమరాజు, విష్ణు, పరిశోధక విద్యార్థులు ప్రసాద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విభాగాధిపతిగా డాక్టర్. లింగయ్య

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అధిపతిగా డాక్టర్ మామిడి లింగయ్యను తిరిగి ఉత్తర్వులు వచ్చేవరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య ఎటురి జ్యోతి అకాల మరణంతో ఈ ఖాళి ఏర్పడింది. డాక్టర్ లింగయ్య విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం అధ్యాపకులుగా 2004వ సంవత్సరంలో ప్రవేశించారు, 2013వ సంవత్సరంలో ఒప్పంద అధ్యాపకులుగా పదోన్నతి పొందారు. డాక్టర్ లింగయ్య"హరివిల్లు" అనే పుస్తకాన్ని, 32కు పైగా వ్యాసాలు ప్రచురించారు. 19జాతీయ సదస్సులలో, 12అంతర్జాతీయ సదస్సులలో పత్రాలు సమర్పించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ లింగయ్యను అభినందించారు.







## ఆదివాసీ మహిళ సదస్సుకు తరలిరావాలి

*గంగారం ఫిబ్రవరి 19 ప్రభాతవా ర్త*

ఈనెల 24న గూడూరులో నిర్వహించే జిల్లా ఆదివాసీ మహిళ సదస్సు ను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం లు కోరారు. గంగారంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మహిళా



సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్రిటిష్ వాళ్ళకి వ్యతిరేకంగా జల్ జంగిల్ జమిన్ కోసం ఆదివాసీలు 200 వందల సంవత్సరాలు పోరాడి వేలాది మంది ఆదివాసీలు చనిపోయిన తరువాతనే గిరిజన ప్రాంతాలుగా గుర్తించబడిందని ప్రభుత్వం నిర్వహించే కుల గణన సందర్భంగా ఎస్ టి వర్గీకరణ కోసం కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గూడూరులో నిర్వహించే భారీమహిళ మహాసభను ఆదివాసీ సంఘాలు,ఆదివాసీ ఉద్యోగ సంఘాలు, మహిళ సంఘాలు, విద్యార్థి సంఘాలు,ఆదివాసీ నాయకులు అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షుడు పెనుక వెంక్కన్న, ఉపాధ్యక్షుడు ఈసం శ్యాంరావు, దనసరి సారయ్య పాల్గొన్నారు.

## కోమాట్లగూడెంలో చత్రపతి శివాజీ జయంతి

*గంగారం ఫిబ్రవరి 19 ప్రభాతవా ర్త*

గంగారం మండలంలోని కోమాట్లాగూడెం గ్రామంలో కోదండరామలయం సేవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ ఛత్రపతి శివాజీ 395 వ జయంతి



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు శోభన్ బాబు, కార్యదర్శి మహేష్, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కిషోర్, సాగర్, ప్రభాకర్, సభ్యులు సురేష్, రాజ్ కుమార్, ఉదయ్, విష్ణు,చిరంజీవి,సాయి కుమార్,అరుణ్, నిషాల్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

## పాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శివాజీ జయంతి

*గూడూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*

గూడూరులోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్టీ, ఎస్సీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, హెచ్ఎం ఈసం సురేందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి చాగంటి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, దారం శ్రీనివాస్ , వట్టం సుధాకర్, కె పాపయ్య ,యశోద ,బాలు నాయక్ పాల్గొన్నారు.



# వంగర గురుకులంలో కలెక్టర్ బస

## అసంపూర్తి పనులు పూర్తి చేయాలని ఆదేశం

## సౌకర్యాలపై పరిశీలన

## పీఎం శ్రీ పథకం వినియోగించాలని సూచన



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

వంగర పివి రంగారావు మెమోరియల్ బాలికల గురుకుల పాఠశాలలో హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య బస చేశారు. మంగళవారం రోజున మాజీ ప్రధానిపీవీ స్వగ్రామ వంగర లోని బాలికల గురుకుల పాఠశాల పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలోని తరగతుల గదులను, డార్మెటరీ, టాయిలెట్, కిచెన్, స్టోర్ రూమ్, తో పాటు అన్ని సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్, కిటికీల మెస్ డోర్స్, తో పాటు పెండింగ్ పనులన్నీ పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. హాస్టల్స్ లో మెన్యు ప్రకారమే విద్యార్థులకు ఆహార పదార్థాలు అందే విధానంలో పరిశీలిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద 18 పాఠశాలలు ఉన్నాయని వాటిలో వంగర బాలికలగురుకులం పాఠశాల ఉందని ఈ పథకం కింద అన్ని పాఠశాలలకు రెండు కోట్ల 25 లక్షల నిధులు ఉన్నాయని పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అదనపు సౌకర్యాలపై వినియోగించాలని అన్నారు. ప్రతినెల నాలుగు పాఠశాలలను సౌకర్యాలపై పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలలో బస చేసి సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటారని అన్నారు. పాఠశాలను సందర్శించేందుకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి ఎమ్మార్వో ప్రవీణ్ ఎంపీడీవో వీరేశం ఎంఈఓ సునీత వంగర ఎస్పై దివ్య గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యాపకురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వేసవిలో మంచినీరు, విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేయాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

వేసవిలో మంచినీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం అవసరమైన ఏర్పాట్లు చేయు చర్యలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో. మిషన్ భగీరథ, విద్యుత్, ఎంపిడిఓలు, ఎంపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మంచినీటి సరఫరా పరిస్థితిని ఎంపిడివోలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ పైపులైన్లను క్రమం తప్పకుండా పరిశీలించి, ఎక్కడైనా మరమ్మతుల అవసరం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ, పట్టణాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నా ప్రత్యామ్నయంగా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన 1912 కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని, అట్టి ఫిర్యాదు జిల్లాకు చేరుతుందని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఫీడర్ వారిగా విద్యుత్ వినియోగం వివరాలు నమోదు చేయాలని సూచించారు. వేసవి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. గత సంవత్సరంలో సమస్య వచ్చిన గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్నయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. మంచినీటి వృధాను అరికట్టేందుకు సమయ పాలన పాటించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ సీఈ మల్చూర్ నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, డిపిఓ నారాయణ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, విద్యుత్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాండంభరంగా వీర శివాజీ జయంతి ఉత్సవాలు

**సంగెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఆయన ఒక భరతమాత ముద్దు బిడ్డడు నులుగునులుగు మీసాలు రాకముందే 17ఏళ్ల చిరుప్రాయంలోనే అత్యంత విరోచితమైన యుద్ధనైపుణ్యతలో రాటు తేలిన ధీటుడు వీరోచిత పోరాటంతో మొగల్ సామ్రాజాన్ని గడగడలాడించి అంతమొందించిన వీర యోధుడు ఆయనే ఛత్రపతి శివాజీ.శివాజీ యొక్క 395వ జయంతి సందర్భంగా సంగెం,గీసుగొండ మండలాల్లో అత్యంత నిరాండబరంగా ఛత్రపతి శివాజీ ఉత్సవాలను నిర్వహించుకున్నారు.సంగెం మండల కేంద్రంతోపాటు తీగరాజుపల్లి ఆశాలపల్లి, రామచంద్రాపురం శివాజీ జయంతి ఉత్సవాలను ఘణనీయంగా జరుపుకున్నారు.తీగరాజుపల్లిలో గల ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలు ఆరెకుల సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు ఇటుకాల రాముల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీతో శివాజీ విగ్రహాం వరకు ర్యాలీ నిర్వహించారు.స్థానిక గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరుజుగుత్తా రమాగోపాల్, మాజీ ఎంపీటీసీ రంగరాజు నరసింహస్వామి, శివాజీ యూత్ అధ్యక్షులు కరుజుగుత్తా సుధాకర్, ఆరెకుల సంక్షేమ సంఘం ఫైనాన్స్ అధ్యక్షులు వరికెల కోటేశ్వర్, లడే రామ్‌చందర్‌లు శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆరె కుల సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు ఇటుకాల రాములు మాట్లాడుతూ శివాజీ యొక్క జయంతి వేడుకలను అన్ని సామాజిక వర్గాల వారు జరుపుకోవాలని శివాజీ యొక్క జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించాలని ఆయన ఆశయ సిద్దిని కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో హింగే చిరంజీవి, చింపాల రమేష్, ఇటుకాల వీరయ్య, కరుజుగుత్తా గోపాల్‌రావు, మైనాల చంద్రయ్య, సిహెచ్ అనిత, వరికెల విజయ, మైనాల రవీందర్, రంగరాజు శ్యాంసుందర్, ఇటుకాల రవీందర్, ఇ.లక్ష్మన్ రావు, ఎస్.ప్రమోద్, రంగరాజు మహేష్‌చంద్ర, మోడెం సతీష్, నాంపెల్లి రాజాబాబు, ఎన్.రాంబాబు, గజ్జల కుమారస్వామి వీరు ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం గ్రామ ప్రజలకు మహాఅన్నదానం నిర్వహించారు.సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల్లో సంగెం తాజా మాజీ సర్పంచ్ గుండెటి బాబు, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, పులి రాజశేఖర్ గౌడ్, మెట్టుపల్లి అనిల్, టి.భరత్, ఉప సర్పంచ్ శరత్‌బాబు, కే.సదాయ్య, ఆగపాటి రాజు, సందీప్, రామకృష్ణ, వినోద్, అరుణ్, రాకేష్, సాగర్, స్థానిక మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# అమెరికా టూ రామప్ప

## రామప్పను సందర్శించిన నూతన దంపతులు

## అమ్మాయి అమెరికా.. అబ్బాయి ఆత్మకూరు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు.. అమ్మాయి అమెరికా అబ్బాయి ఆత్మకూరు.. దేశాలు వేరైనా ఇద్దరు ఒక్కటయ్యారు. హిందు సాంప్రదాయంలో వివాహం చేసుకున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన జెస్సికా ఆత్మకూరు మండలం నిరుకుళ్ల గ్రామానికి చెందిన సతీష్ ఇద్దరూ ఇటీవలే హిందు సాంప్రదాయ పద్దతిలో వివాహం చేసుకున్నారు. కాగా ఈ నూతన దంపతులు బుధవారం మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నూతన దంపతులను ఆశీర్వదించి శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్వామివారి ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ద్వారా ఆలయ యొక్క చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రామప్ప ఆలయం అద్బుతమని, భారతదేశం చాలా గొప్పదని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు చాలా ఇష్టమని కొనియాడారు. వారి వెంట విక్కీ జెండర్, రఘునాథ్ రావు, శంకర్, ఓదేలు తదితరులు ఉన్నారు.

# నేర రహిత సమాజమే అంతిమ ధ్యేయం

## జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్




**మహబూబాబాద్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:**

నేర రహిత సమాజమే పోలీసుల అంతిమ ధ్యేయం అని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లను సందర్శించి వారి పనితీరు సమీక్షించాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని నేర నియంత్రణకు కృషిచేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 24గంటలు పెట్రోలింగ్ గస్తీ ఉండాలన్నారు. వీలైనంత త్వరగా బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్థులను పట్టుకోవడంలో, నేరపరిశోధనలో సాంకేతిక ఆధారాలను, సిసి కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా నిజాయితీగా జవాబుదారితనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ప్రజలతో మమేకమై పనిచేయాలని, విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోని పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ఠ శిక్షా రేటు సాదించేలా కృషిచేయాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీటీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రామలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుమల రావు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.